Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, నవంబర్ 25, 2024 | సంపుటి - 20 | సంచిక 57 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## పట్టణీకరణతో పిచ్చుకలు కనుమరుగు..

### ప్రధాని మోదీ ఆవేదన



2లో

న్యూఢిల్లీ : పట్టణీకరణ పెరిగినా కొద్ది పిచ్చుకలు కనుమరుగవుతూ వచ్చాయని, ఇప్పుడు నగరాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడం లేదని ప్రధాని నరేంద్రమోదీ ఆవేదన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక..

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక అని.. ఏదైనా మాట్లాడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ప్రైవేటు సైన్యంతో, పోలీసు బలగాలతో కలిసి భూములు ఇవ్వాలని రైతులను భయపెడతున్నారని మండిపడ్డారు.**

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక అని.. ఏదైనా మాట్లాడు తుందని విమర్శించారు. అది నోరైతే నిజాలు వస్తాయి-అదే మూసీ అయితే మాయ మాటలే వస్తాయని ఆక్షేపిం చారు. పిల్ల చేష్టలు, గారడీ మాటలు, లక్ష్యం లేని చర్యలతో రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తునే ఉంటామని హెచ్చరించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ కొడంగల్‌లో భూసేకరణ ఫార్మా విలేజ్‌ల కోసం అని స్పష్టంగా వెల్లడిం చారని అన్నారు. ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేస్తామని పలు మార్లు, పలు వేదికల మీద ప్రకటనలు చేయలేదా అని ప్రశ్నించారు. 'మీ అన్న తిరుపతి లగచర్ల చుట్టుపక్కల గ్రామాల్లో తిరిగి 2లో



# ప్రభుత్వ ప్రోత్సాహం కల్పిస్తాం..

## మహిళలు ముందుకు రావాలి

**మిద్దె తోటలు పెచండంలో ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని.. మహిళలు ముందుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. కల్తీ ఆహారం పురుగు మందుల అవశేషా లున్న కూరగా యలు తిని మనిషి కష్టార్జితం అంతా హాస్పిటల్ పాలవుతుందని చెప్పారు.**

ఖమ్మం: మిద్దె తోటలకు తమ ప్రభుత్వ ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెనింగ్ ఫౌండర్ హర్కర శ్రీనివాస్ సరోజ ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... పురుగు మందులు లేని కూరగాయల సాగును మిద్దె తోటల్లో చేయాలని సూచించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా మిద్దె తోటల్లో కూరగాయల సాగుతో ఆ కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కాగా.. మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు కొనాలన్నా భయం.. రసాయనాలతో పండించిన పంట 2లో

## రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..



2లో

న్యూఢిల్లీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి హస్తినాకు వెళ్లనున్నారు. సోమవారం ఢిల్లీ పర్యటనకు బయల్దేరి వెళ్లనున్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే మంత్రివర్గ విస్తరణపైనా కాంగ్రెస్ పెద్దలతో చర్చించనున్నట్లు సమాచారం. మిగతా 2లో

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం..

## స్థానికలో సత్తా చాటుదాం..


### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : భారత దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఆమె సమావేశ మయ్యారు. సోమవారం ఉదయం 11 గంట లకు కులగణన కమిషన్‌కు నివేదిక అందజేయ నున్నారు. ఈ నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతోనూ ఎమ్మెల్సీ కవిత సమావేశ మయ్యారు. జగిత్యాలతో ఆత్మీయ అనుబంధం జగిత్యాలకు, నాకు ఆత్మయ అనుబంధం ఉందని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 2014 లో నిజామాబాద్ ఎంపీగా తాను గెలిచినా మిగతా 2లో

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

## పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. 2లో



## 26న జార్ఖాండ్ సీఎంగా హేమంత్ సోరెన్

# ప్రమాణస్వీకారం

రాంచీ: జార్ఖాండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు వార్త. ఈ కార్యక్రమంలో బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎస్ పి అధినేత అఖిలేశ్ యాదవ్, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్, ఆర్ జెడి నేత తేజస్వీ యాదవ్, వామపక్షాల తరఫున దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొంటారు. జార్ఖాండ్‌లో 81 స్థానాలుండగా, జార?ండ్ ముక్తి మర్చా(జెఎంఎం) కూటమి 56 స్థానాల్లో గెలిచింది. ఎన్ డిఏకు కేవలం 24 సీట్లే దక్కాయి. జార?ండ్ అసెంబ్లీలో మెజారిటీ కోసం 41 సీట్లు చాలు.

# కోహ్లి శతకం..

## ఆసీస్ లక్ష్యం 534 పరుగులు




తొలి టెస్టు మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా బ్యాట్స్ మెన్స్ అదరగొట్టారు. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్(161), విరాట్ కోహ్లి(100 నాటౌట్)లు సెంచరీలతో చెలరేగగా.. కెఎల్ రాహుల్(77), నితీశ్ కుమార్ రెడ్డి(38)లు రాణించారు. కోహ్లి 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం విశేషం. కోహ్లి శతకం పూర్తి చేసిన వెంటనే భారత్ 134.3 ఓవర్లలో 487/6 వద్ద డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు 533 పరుగుల ఆధిక్యం లభించింది. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 150 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. ఇక, తొలి ఇన్నింగ్స్ లో 104 పరుగులకే పరిమితమైన ఆస్ట్రేలియా.. 534 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగుతోంది.

## కూలిపోయిన కాళేశ్వరంనుంచి

# హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..

### సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



హైదరాబాద్ : ఒకవైపు కాళేశ్వరం నీళ్లతో మూసీ పునరుజ్జీవం చేస్తామని చెబుతున్నారని.. మళ్లీ ఇవే నీళ్లను హైదరాబాద్ తాగునీటి వసతి కోసం ఉపయోగిస్తామని ప్రకటిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో ఏది నిజం అని ప్రశ్నించారు. మీరు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం నిజమా? దాని ద్వారా అందిన ప్రతిఫలం నిజమా? అని నిలదీశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల ఘనతను మెచ్చుకొని మెడలో వేసుకోకపోయినా పర్వాలేదు, కానీ అసలు ఏ ఘనత లేదని చెప్పుకోవడమే దుర్మార్గమని మండిపడ్డారు. సగం తెలంగాణకు మంచి నీరులో ఇచ్చేది కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెబుతున్న రేవంత్ రెడ్డి.. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్‌ల నుంచి హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల నీటిని మిషన్ భగీరథ ద్వారా ఇవ్వాలని ఎలా ప్రణాళికలు చేస్తున్నారని ప్రశ్నించారు. దీన్నిబట్టే ప్రాజెక్టులు విఫలమయ్యాయన్న కాంగ్రెస్ నేతల మాటలు అబద్ధమని తేలిపోయాయని అన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు లేదని, అది కుప్పకూలిందని

# పట్టణీకరణతో పిచ్చుకలు కనుమరుగు..

ఇవాళ మన్ కీ బాత్ 116వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. పిచ్చుకలు జీవవైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, కాబట్టి పిచ్చుకల జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం చాలా ఉన్నదని ప్రధాని చెప్పారు. ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదని, కేవలం ఫొటోల్లో, వీడియోల్లో వాటిని చూపించాల్సి వస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. కలిసికట్టుగా ప్రయత్నాలు చేస్తే అది అసాధ్యమేమీ కాదని అన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు రాజధాని చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషి గురించి ప్రధాని తెలియజేశారు. కుడుగల్ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో స్కూల్ పిల్లలను భాగస్వాములను చేస్తున్నారని ప్రధాని చెప్పారు. రోజువారి జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి వారు స్కూల్ పిల్లలకు వివరిస్తున్నారు. పిల్లలు పిచ్చుక గూళ్లను నిర్మించేలా కుడుగల్ ట్రస్ట్ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. చిన్నచిన్న చెక్క గూళ్లను ఎలా నిర్మించాలో చూపిస్తున్నారని చెప్పారు. పిచ్చుకలకు ఆవాసాలతోపాటు ఆహారాన్ని కూడా అందుబాటులో ఉంచేలా తర్ఫీదు నిస్తున్నారని ప్రధాని తెలిపారు.ం

# రేపు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి..

కాగా, మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ కూటమి తరఫున సీఎం రేవంత్ ప్రచారం చేసినా పెద్దగా ఫలితం లేకపోయింది. మహారాష్ట్రంలో కాంగ్రెస్ ఘోర పతనాన్ని చవిచూసింది. అక్కడ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.

# కమలం 'మహా' వికాసం

ఊహించినట్లుగానే మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి విజయభేరీ మోగించగా, జార్ఖండ్‌లో అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ జెఎంఎం, కాంగ్రెస్ కూటమి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. ఇటీవల హర్యానా అసెంబ్లీ ఎన్నికలను అంచనా వేయడంలో బొక్కబోర్లా పడిన ఎగ్జిట్ పోల్ సర్వేలు ఈసారి కూడా అంత ప్రభావవంతంగా ఫలితాలను అంచనా వేయలేకపోయాయి. మహారాష్ట్రలో మహాయుతి గెలుస్తుందని చెప్పినా, 200కు పైగా స్థానాలను గెలుచుకుంటుందని ఊహించలేకపోయాయి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి మెజారిటీ స్థానాలు కట్టబెట్టిన మరాఠాలు ఆరు నెలలు గడిచేసరికి మనసు మార్చుకోవడం విశేషం. మొత్తం 48 లోక్‌సభ స్థానాల్లో 29 సీట్లను గెలుచుకున్న 'ఇండియా' కూటమి ఇదే ఊపును అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని భావించినా, ఫలించకపోవడానికి షిండే ప్రభుత్వం 'ముందుచూపు'తో ప్రవేశపెట్టిన 'లడ్కీ బెహనా యోజన' పథకం ప్రధాన కారణమని చెప్పవచ్చు. మధ్యప్రదేశ్‌లో బిజెపిని గట్టెక్కించిన లడ్కీ బెహనా పథకమే మహారాష్ట్రలోనూ తమను గెలిపిస్తుందన్న ఎన్‌డిఎ నేతల నమ్మకం వృథా కాలేదు. ఈ పథకం ద్వారా గత ఐదారు నెలలుగా మహారాష్ట్రలోని 21-65 ఏళ్ల మధ్య వయసున్న పేద, అవివాహిత, వితంతు, అనాథ మహిళలు నెలకు రూ. 1500 చొప్పున అందుకుంటున్నారు. ఈ కారణంగా మహిళల ఓట్లు గంపగుత్తగా ఎన్‌డిఎ కూటమికి పడ్డాయి. తాము గెలిస్తే ఈ మొత్తాన్ని మూడువేల రూపాయలకు పెంచుతామన్న మహావికాస్ అఘాడీ నేతల మాటలను మహిళలు విశ్వసించలేదు. విచిత్రమేమంటే, జార?ండ్‌లో ఇలాంటి పథకమే 'ఇండియా' కూటమికి మళ్లీ అధికారం కట్టబెట్టడంలో కీలకపాత్ర పోషించింది. అక్కడ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ 'ముఖ్యమంత్రి మయ్యా సమ్మాన్' పేరిట మహిళల ఖాతాలో నెలకు వెయ్యి రూపాయలు జమ చేస్తున్నారు. తాము గెలిస్తే ఈ మొత్తాన్ని 2100 రూపాయలకు పెంచుతామన్న ఎన్‌డిఎ నేతల హామీ అక్కడ ఫలించలేదు. ఈ ఎన్నికలలో మహారాష్ట్రలో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 288 సీట్లున్న అసెంబ్లీలో కనీసం ఇరవై సీట్లన్నా గెలుచుకోలేకపోవడం ఆ పార్టీ పనితీరు ఎంతలా దిగజారిందో తెలియజేస్తోంది. ఇక రాజకీయాల్లో తండ్రి బాల్ థాక్రే వారసత్వాన్ని తనయుడు ఉద్ధవ్ థాక్రే అందిపుచ్చుకున్నా తండ్రిలా ఫైర్ బ్రాండ్ రాజకీయాలు చేయడం ఆయనకు చేత కావటం లేదు. బాల్ థాక్రే ఆశీస్సులతో ఆటోడ్రైవర్ స్థాయినుంచి ఎదిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఏక్‌నాథ్ షిండే పార్టీని చీల్చి బిజెపితో జతకట్టినా, ఓటర్లలో వ్యతిరేకత తలెత్తకుండా జాగ్రత్త పడ్డారు. దాని ఫలితమే ప్రస్తుత ఎన్నికల్లో మహాయుతి ఘనవిజయం. ఒకటి రెండు సర్వే సంస్థలు మినహా మిగతావన్నీ ఈసారి జార?ండ్‌లో బిజెపి కూటమిదే గెలుపని ఢంకా బజాయించి చెప్పాయి. కానీ వాస్తవంగా జరిగింది వేరు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టు ప్రజలలో వ్యతిరేకత పెంచుతుందని బిజెపి భావించినా, జార?ండ్ ముక్తిమోర్చా వ్యూహాత్మకంగా ఈ ఎన్నికలను హేమంత్ సోరెన్‌కు, బిజెపికి మధ్య యుద్ధంలా మలచి, సోరెన్‌కు సానుభూతి పెరిగేలా చేసింది. గిరిజన నేతను అక్రమంగా కటకటాల పాల్జేశారన్న ప్రచారం గిరిజనుల మద్దతు పొందేందుకు దోహదపడితే, 60కి పైగా నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో ఉన్న మహిళలను మయ్యా సమ్మాన్ పథకం ఆకట్టుకుంది. జార?ండ్‌లోకి చొరబాటుదారులు ప్రవేశించి జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి)ను కొల్లగొడుతున్నారంటూ గిరిజనుల సానుభూతి పొందేందుకు బిజెపి పన్నిన వ్యూహం బెడిసికొట్టింది. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామన్న హెూం మంత్రి మాటలను సైతం జార?ండ్ ప్రజలు విశ్వసించలేదు. వయనాడ్ లో ఘన విజయం సాధించడం ద్వారా తన రాజకీయ అరంగేట్రాన్ని ప్రియాంక విజయవంతంగా ప్రారంభించారని చెప్పవచ్చు. సోదరుడు రాహుల్ గాంధీని మించి ఆమె మెజారిటీ సాధిస్తారని ఎవరూ ఊహించలేదు. ఉచిత హామీలే ప్రధాన ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఎన్నికల్లో గట్టెక్కిన మహారాష్ట్రలో మహాయుతి, జార?ండ్‌లో 'ఇండియా' కూటములకు ముందుంది ముసళ్ల పండుగ. అలవిమాలిన హామీల అమలు కోసం అప్పులకు తెగబడితే రాష్ట్ర భవిత దెబ్బతింటుందనే వివేచన ప్రభుత్వాలకు లేకపోతే అభివృద్ధి అడుగంటడమే కాదు, ప్రజాజీవనం అతలాకుతలమవుతుంది. మహారాష్ట్రలో మహాయుతి కూటమికి ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కొత్త తలనొప్పులు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కూటమిలోని మూడు ప్రధాన పార్టీలకు చెందిన నేతలూ పదవికోసం పోటీ పడుతున్న నేపథ్యంలో సిఎం పదవి ఎవరిని వరిస్తుందో వేచిచూడాలి.

# రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక..

ప్రైవేటు సైన్యంతో, పోలీసు బలగాలతో కలిసి భూములు ఇవ్వాలని రైతులను బెదిరించలేదా' నిలదీశారు. ఎదురు తిరిగిన రైతుల మీద అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి అక్రమ నిర్బంధం, అణచివేత కొనసాగించడం లేదా అని అడిగారు. ఇంత చేస్తూ ఇప్పుడు అక్కడ పెట్టేది ఫార్మా సిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ మాటమార్చి ఎవర్నీ పిచ్చోళ్లను చేస్తున్నారని ప్రశ్నించారు. చెప్పేటోడికి వినేవాడు లోకువ అన్నట్లు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన నువ్వు అబద్ధాలతోనే కాపురం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

### రాష్ట్రంలో నియంత పాలన ..

కాగా.. రాష్ట్రంలో నియంత పాలన నడుస్తోందని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరి కారణంగానే పేద, గిరిజన, బలహీన వర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన నరేందర్ రెడ్డి జైల్లో ఉన్నారని అన్నారు. నరేందర్ రెడ్డి కోరిక మేరకు జైలు పాలైన 30మంది రైతులకు అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. సొంతూరు కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ 85 ఏళ్ల సాయిరెడ్డి అనే వ్యక్తిపై రేవంత్ రెడ్డి పగబట్టి, అవమానించి ఆయన ఉసురు తీశారని విమర్శించారు. గత పదేళ్ల తమ పాలనలో ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగాయా అని ఆయన ప్రశ్నించారు. 'రేవంత్ ఇది నీ సొంత సామ్రాజ్యమా...? నువ్వు చక్రవర్తివా? వెయ్యేళ్లు బతకడానికి వచ్చావా?' అని నిలదీశారు. ప్రజలు అన్ని తప్పులను గమనిస్తున్నారని, శిశుపాలుడికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టనుందని కేటీఆర్ ఆక్షేపించారు.

# ప్రభుత్వ ప్రోత్సాహం కల్పిస్తాం..

ఆరోగ్యానికి చేటు చేస్తుందని టెన్షన్. అందుకే ఇంట్లోనే ఎంచక్కగా నచ్చిన వాటిని కొందరు పండిస్తున్నారు. హైదరాబాద్, తెలంగాణలోని పలు జిల్లాలో ఈ ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తోంది. ఉద్యానశాఖ అధికారులు కూడా అర్బన్ ఫార్మింగ్‌పై దృష్టి పెట్టారు. మిద్దెలమీద సాగుకు జనం జై కొట్టేలా అధికారులు ప్రొత్సహిస్తున్నారు. ప్రజలకు హార్టీ కల్చర్ డిపార్ట్ మెంట్ అవగాహన కల్పిస్తోంది. నాంపల్లిలో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను కూడా ప్రారంభించింది. గత కొన్నేళ్లుగా టెర్రస్ గార్డెనింగ్‌పై ఔత్సాహికులకు శిక్షణ ఇస్తోంది. ప్రతి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది.

# కూలిపోయిన కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..

లక్ష కోట్ల అవినీతి అని అబద్ధపు ప్రచారం చేసి మీరు సాధించింది ఏంటంటే.. కుప్పకూలిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మీ మంత్రిగారు మల్లన్న సాగర్ నుంచి, రంగనాయక సాగర్ నుంచి పంట పొలాలకు విడుదల చేశారని తెలిపారు. తెలంగాణలో 1.61 కోట్ల మెట్రిక్ టన్నుల పంట పడితే అది తమ గొప్పతనం అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, మేము 141 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని.. రాష్ట్రాన్ని ధాన్యాగారం చేశామని తెలిపారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏళ్లు తెలుగుదేశం పార్టీ పాలనలో ఎందుకని కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే తెలంగాణలో పండిందని ప్రశ్నించారు. ఏ కష్టం చేయకుండా విత్తనం వేయకుండానే అది వృక్షమై ఫలాలను అందించిందా అని నిలదీశారు. తెలంగాణ రికార్డు స్థాయిలో కోటి 60 లక్షల ధాన్యం పండిందని, ఇది కాళేశ్వరం గొప్పతనం కాదని, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ గొప్పతనం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని హరీశ్‌రావు తెలిపారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు అందించడం, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం, చెరువులను రిజర్వాయర్లతో అనుసంధానం చేయడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చారని పేర్కొన్నారు. అందుకనే ఈ రోజు తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని చెప్పారు. ఇది ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, దేశం గుర్తించిన నిజమని స్పష్టం చేశారు. భూమికి బరువయ్యే పంటను పండించామని.. మద్దతు ధర ఇచ్చి పండిన ప్రతి గింజలు కొనుగోలు చేశామని స్పష్టం చేశారు.. ప్రాజెక్టుల కింద తూములు పెట్టని చరిత్ర కాంగ్రెస్‌ది అని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమున్నదని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని.. రుణమాఫీ ఎగొట్టారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. మహబూబ్ నగర్‌లో రైతు వారోత్సవాలు జరపడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ లో వడ్లు కొనే పరిస్థితి లేదని అన్నారు. రూ.7500 మద్దతు ధర ఉంటే పత్తి రైతులకు రూ.6500 మాత్రమే లభించిందని అన్నారు. రూ.1600, 1700కే వరి ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం..



జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ ఓడిపోయారని, కానీ పార్టీలకతీతంగా, వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసుకువాలని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, అభివృద్ధిలో జగిత్యాల వెనకబడొద్దనే ఆదేశాలను కేసీఆర్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడగానే చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవాలి. చిన్న జిల్లాల ద్వారానే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది, గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వ్యక్తికి కూడా తెలంగాణ సాధించిన ఫలితం అందుతుందని కేసీఆర్ తెలంగాణ ఉద్యమం రోజుల్లోనే చెప్పేవారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్, జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్ తరువాత ఎక్కువ సంఖ్యలో, 4,500 డబుల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాలకే కేటాయించి ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారు అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాయకులు పార్టీ మారినా.. పార్టీతోనే కార్యకర్తలు ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్, అప్పుడు ఎమ్మెల్యే కాకపోయినా, పార్టీ ప్రతి కార్యక్రమంలో వేదిక పైకి తీసుకొచ్చి, కాబోయే ఎమ్మెల్యే అంటూ ఐదేండ్ల పాటు ప్రతి గ్రామంలో చెప్పామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఓడిపోయినా వదిలేయకుండా గౌరవంగా చూసుకుంటామనే సందేశం ఇచ్చిన సభ్యత గల పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆనాడు జగిత్యాల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డి ఎన్ని ఆకృత్యాలు, ఆఘాయిత్యాలు చేసినా, బీఆర్ఎస్ కార్యకర్తలంతా ముందుండి కొట్లాడారు కాబట్టే, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలోనే ఉంటారని చెప్పడానికి మంచి ఉదాహరణ జగిత్యాల నియోజకవర్గం అని ఆమె పేర్కొన్నారు. పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరు. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్తే అర్థముండేదని, కానీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా గోడ మీద పిల్లిలాగ ఉండటం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకోవడం పిరికితనమని, అలాంటి నాయకులు బీఆర్ఎస్ కు అవసరం లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. గులాబీ జెండా అంటేనే గుండె ధైర్యం, గులాబీ జెండా అంటేనే ఉద్యమ పిడికిలి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పిరికివాళ్లు, పదవుల వ్యామోహం ఉన్న వాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవసరం లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత భరోసానిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎమ్మెల్యే పార్టీ మారారనే అంశంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం.. ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాలలో మెజారిటీ సీట్లు గెలిచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ కవిత పార్టీ నేతలకు సూచించారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు మాట్లాడుతూ.. నీ కోసం తపించిన బిడ్డ కష్టాల్లో ఉండి, జైల్లో ఉన్నప్పుడు పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,రాజకీయాలకు మచ్చ తెచ్చారు. అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జెడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ తదితరులు పాల్గొన్నారు. బీసీ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు ఎమ్మెల్సీ కవిత నివేదిక అందజేస్తారు. ఈ సమావేశంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్ రావు, బొల్లా శివ శంకర్ , ఆలకుంట హరి, ఉపేందర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, దావ సురేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల రిజర్వేషన్‌కు కేంద్రం మార్గదర్శకాలు

కనీసం 40 శాతం వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం ఉద్యోగాల గుర్తింపునకు, రిజర్వేషన్ క్రమబద్ధీకరణకు కేంద్రం సమగ్ర మార్గదర్శక సూత్రాలు జారీ చేసింది. అటువంటి ఉద్యోగాలను క్రమానుగతంగా గుర్తించాలని, వాటిని మదింపు వేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఒక ఉద్యోగం వారికి అనువైనదని భావించినట్లయితే, ఆ తదుపరి పదోన్నతులు కూడా దివ్యాంగులకు రిజర్వ్ చేయాలని కూడా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల (ఆర్‌పిడబ్లుడి) చట్టానికి తగినట్లుగా మార్గదర్శకాలు ఉన్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల చట్టం అమలులో వైరుధ్యాలను ఢిల్లీ హైకోర్టు ఎత్తిచూపి, ఉద్యోగాల గుర్తింపులో అనధికార చర్యలకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) వంటి సంస్థలను విమర్శించిన తరువాత కేంద్రం ఆ మార్గదర్శకాలను జారీ చేసింది.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరఫున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ముంచుకొస్తున్న అణుయుద్ధం!

ప్రపంచం అణు యుద్ధానికి చేరువలో ఉందా? తాజా పరిణామాలు చూస్తే అదే భయం కలుగుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని, పశ్చిమాసియా కల్లోలం నివారించబడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో మంగళవారం (నవంబర్ 19) ఒక్క రోజులోనే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి మంగళవారం నాటికి సరిగ్గా 1000 రోజులు పూర్తి కాగా, రష్యాపై అమాంతంగా అమెరికా దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్) బాలిస్టిక్ క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించి దాడులు ముమ్మరం చేయడం విస్మయం కలిగిస్తోంది. ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించడం ఇదే మొదటిసారి. వీటిని వినియోగించుకోడానికి అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన స్వల్ప కాలంలోనే ఉక్రెయిన్ అమెరికా క్షిపణులతో రష్యాపై దాడికి పాల్పడింది. ఈ క్షిపణులు రష్యాలోని 300 కిమీ దూరం వరకు లక్ష్యాన్ని సాధించగలవు. 1962 క్యూబా క్షిపణి సంక్షోభం తరువాత ఇంతవరకు అణువివాదం తలెత్తలేదు. మళ్లీ ఇప్పుడు అణువివాదం ముంచుకొస్తోంది.ఈ దాడులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ దేశంపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల దాడికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడమంటే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడమేనని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అణ్వస్త్ర వినియోగానికి సిద్ధమవుతున్నారు. పశ్చిమ దేశాలు తమ దేశంపైకి నేరుగా దాడికి పాల్పడితే అణ్వాయుధాలు ప్రయోగించడానికి వీలుగా అణుముసాయిదాను సవరించారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏదేశమైనా తమపై దాడికి పాల్పడితే దాన్ని ఆ కూటమి దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగుపడి ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో అణువార్ హెడ్స్ ఉన్న దేశం రష్యాయే. 1994లో సోవియెట్ నుంచి విడిపోయే సమయానికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలు ఉండేవి. కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నిటినీ ఉక్రెయిన్ నాశనం చేసింది. అందుకనే అమెరికాతో పాటు అణ్వాయుధాలు ఉన్న అనేక దేశాల సాయాన్ని ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ అండదండలతో రష్యాపై ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించింది. ఇందులో ఐదింటిని రష్యా కూల్చేసినట్టు, మరో క్షిపణిని నాశనం చేసినట్టు రష్యా ప్రకటించింది. ఇదిలా ఉండగా రష్యా సేనల దూకుడును తగ్గించడానికి ఉక్రెయిన్‌కు మరో ప్రమాదకర ఆయుధాన్ని అందించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. తాజాగా యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వాలని బైడెన్ నిర్ణయించారు. ఇవి ఒక విధంగా మందుపాతరలు అని చెప్పవచ్చు. కీవ్ తమ భూభాగాలను కాపాడుకోవడానికి ఈ యాంటీ పర్సనల్ మైన్స్ బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిని భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడం కానీ, అవయవాలు కోల్పోవడం కానీ జరుగుతుంది. ఇలాంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా ఈ మైన్స్‌ను తయారు చేసినట్టు అమెరికా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ మందుపాతరల తయారీనే తాము నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించినా ఇప్పుడు ఉక్రెయిన్‌కు వాటిని అందివ్వడానికి సిద్ధపడడం చెప్పుకోదగిన విషయం. బైడెన్ ఇలాంటి నిర్ణయాలు అకస్మాత్తుగా తీసుకున్నారన్నది ప్రశ్న. చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాకుండా అన్ని మార్గాలు మూసివేయడానికే ఈ ప్రయత్నం అన్న అభిప్రాయం ఒకటి వినిపిస్తోంది. బైడెన్ బాధ్యతల నుంచి వైదొలగక ముందే శాంతి ఒప్పందానికి విఘాతం కలిగించడం మరో అభిప్రాయం. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉక్రెయిన్‌కు సాయం నిలిపివేస్తానని, యుద్ధం ఆపివేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఎదురవుతున్న పరిస్థితుల్లో ట్రంప్‌కు తప్పనిసరిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడవలసిన పరిస్థితి ఏర్పడేలా బైడెన్ వ్యూహం రూపొందించినట్టు తెలుస్తోంది. అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై దాడికి ఉక్రెయిన్ పంపించడంతో రష్యాకు సాయంగా ఉన్న ఉత్తర కొరియా రష్యాకు మరిన్ని ఆయుధాలను పంపించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను రష్యాకు ఉత్తర కొరియా తరలించింది. అయితే ఈ ఆయుధాలను వినియోగించే సామర్థం రష్యాకు లేకపోవడంతో వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడికి వెళ్లింది. తాజా పరిణామాలతో మూడో ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం పొంచి ఉందని యూరప్ దేశాలు భయపడుతున్నాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని స్వీడన్, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్ తదితర దేశాలు తమ ప్రజలను హెచ్చరించాయి. స్వీడన్ ఇంటింటికీ హెచ్చరికలతో కూడిన 52 లక్షల కరపత్రాలను పంచడం ప్రారంభించింది. ఎవరైనా దాడికి పాల్పడితే దేశ పరిరక్షణకు మనమంతా సమష్టిగా, ధైర్యంగా పోరాడుదాం అన్న నినాదంతో ప్రజలకు పిలుపునిచ్చింది. ఆహారం, మంచి నీళ్లు, ఇతర అవసరాలు నిల్వచేసుకుని ఉంచుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశాయి.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తాం
- కేంద్రాల్లోనే రైతులకు వెంటనే ధాన్యం రశీదులు
- 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసి సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తామని, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం రంగాపూర్, దేవునిపల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటీసి బండారి రాంమూర్తి, మాజీ సర్పంచులు, గంట రమేష్, కలబోయిన మహేందర్, కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొక్కల సంతోష్, అశోక్, నరేందర్, సరయూ, సతీష్,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బడుగుబలహీన వర్గాలకు అండగా మల్లన్న టీం

- జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా మల్లన్న టీం ఉంటుందని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు గుండవేన స్వామి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అథితిగా పాల్గొన్న స్వామి మాట్లాడుతూ, మల్లన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధర్మారం మండల అధ్యక్షుడిగా ఎర్రం సంజీవును ఎన్నుకున్నారు. సంజీవుకు నియామక పత్రాన్ని అందించి స్వామి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్, జిల్లా నాయకులు అడ్లూరి గంగారాం, నియోజకవర్గం అధ్యక్షులు చల్ల సాయికృష్ణ పటేల్, మండల అధ్యక్షులు శివదాస్, పాలకుర్తి మండలం అధ్యక్షులు బొప్పు జాషువ, ఉపాధ్యక్షులు వెంకటేష్ సభ్యులు రాజుగౌడ్, అభిగౌడ్, భూపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలి

- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్‌పల్లి నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పి ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోని వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు డిసెంబర్ 1'వ తేది నుంచి 5'వ తేదీ వరకు చేపట్టవలసిన పాదయాత్ర సన్నహక సమావేశం, కూకట్‌పల్లి నియోజకవర్గ యాత్ర ప్రాముఖ్ వడ్డేపల్లి రాజేశ్వరరావు (బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు) ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి లోని బిజెపి కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా యాత్ర ప్రాముఖ్ అర్జునపల్లి సూర్యరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాష్ రావు విచ్చేశారు. ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని దిగ్విజయంగా నిరసన యాత్ర విజయవంతం చేయాలని సమావేశానికి విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు వారి సూచనలను తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని, మహారాష్ట్ర ఎన్నికల్లో మరాఠా ప్రజలు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఇకనైనా తన వైఖరిని మార్చుకొని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, లేకుంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని రాజేశ్వర్ రావు తెలిపారు. కార్యక్రమంలో, జిల్లా ఎన్నికల సహాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి అండగా ఎస్సీస్సి మిత్రబృందం



**ధర్మారం , నవంబర్ 24 ది క్రైమ్ న్యూస్ ):** ముప్పై ఏళ్ల క్రింద ఒకేచోట చదువుకున్నారు. ఎస్సీస్సి మిత్రబృందం వారంతా మార్చి నెలలో జూలపెల్లి హైస్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని గడచిన ముప్పై ఏళ్ల క్రిందటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకొన్నారు. ఒకరికి ఒకరం చేయూత అందించుకుందాం, కష్టసుఖాల్లో పాలుపాంచుకుందామని బాస చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వందమంది పదవ తరగతి మిత్రులకు రుచికరమైన భోజనం వండిన ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన పెసరి స్వామి ఇటీవల కటికనపల్లి స్టేజ్ పైన జరిగిన ఆక్సిడెంట్ లో దుర్మరణం చెందగా మిత్రులందరూ కలిసి తలా కొంతా పోగేసి నలభై మూడు వేల రూపాయలు మరియు కోనరావుపేట గ్రామానికి చెందిన మిత్రుడు ఇప్పనపెల్లి గణేష్ ప్రత్యేకంగా తన పరిచయస్తులతో మరో ఇరవై ఐదు వేలు మొత్తం కలిపి అరవై ఎనిమిది వేల రూపాయలు పెసరి స్వామి ఇంటికి కటికనపల్లి కి వెళ్లి అందించారు. ఈ సందర్బంగా పెసరి స్వామి కుటుంబ సభ్యులు పెసరి స్వప్న, శివాని, ఒదమ్మా తమకు ఆర్థికంగా చేయూతను అందించిన ఎస్సీస్సి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి ఎస్సీసి మిత్రులు భూపెల్లి భీమేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నూతి మల్లన్న, ఇప్పనపెల్లి గణేష్, సిలివేరు మహేష్, వడ్లూరి గంగాధర్, పల్లాటి వెంకటరమణ, ములుకల్ల సంతోష్ చారి,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,దేవసాని శ్రీనివాస్, సంకెడ్ల చంద్రమౌళి,చుంచుల సది, బత్తిని రవి, పెసరి రాజయ్య, బోనగిరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నూతనంగా నియామకమైన మడ్డి రాజకుమార్‌కి సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** రామగిరి మండలం స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ ఆఫీసులో మంత్రివర్యులు దుద్దిల్లశ్రీధర్ బాబు,శీను బాబు, ఐఎన్టియుసి నాయకులు జనక్ ప్రసాద్ ఆదేశాలతో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమైన మడ్డి రాజ్ కుమార్ ని ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించడం జరిగింది. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఐఎన్టియుసి నాయకులకు శ్రీధర్ బాబు, శీను బాబు గుర్తింపు ఇస్తారని అనడానికి మడ్డిరాజకుమారి కి వచ్చిన పదవే నిదర్శనం అని రాబోయే రోజుల్లో ఐఎన్టియూసి లో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసి పార్టీ యూనియన్ గెలుపులో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని అసెంబ్లీ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు అరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్, కోరుకొప్పుల నీరజ తులసిరామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మంథని నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేగలోపు శ్రీనివాస్, వీరగోని లక్ష్మణ్, ఆసం రాజు, వీరవేన శ్రీను, పివి గౌడ్, శ్రీనివాస చారి మంగయ్య, మారకొండ సంతోష్, తాటి సతీష్, బంకు మల్లేష్, గాజుల భూమయ్య, పంజాల రాకేష్, భూద్దార్థి శీను, కటకం శీను అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న బాగ్ అమీర్ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు





**కూకట్‌పల్లి నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** కార్తీక మాసం పురస్కరించుకుని మున్నూరు కాపు కులస్తుల వన సమారాధన, ఆత్మీయ కలయిక కార్యక్రమం పటేల్ కుంట పార్క్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బాగ్ అమీర్ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంచేశారు. ఈ కార్యక్రమంలో బాగ్ అమీర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా అల్లం మహేష్ కుమార్ ని, ప్రధాన కార్యదర్శిగా ఆకుల బాలకృష్ణని, కోశాధికారిగా మన్నే కమలాకర్ నీ మున్నూరు కాపు కుల పెద్దలు అందరూ ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో చింతల యాదగిరి, ఆకుల లక్ష్మణ రావు, దండే అశోక్ కుమార్, దండే శ్రీనివాసరావు, దండే ప్రభు, దండే శ్రీహరి లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# అమెరికాలో కేసు.. భారత్‌లో దుమారం!

విద్యుత్ ఒప్పందాల్లో అదానీ లంచాల వ్యవహారంపై అమెరికాలో కేసు నమోదైంది. దీంతో మన దేశంలో రాజకీయ దుమారం చెలరేగింది. ప్రధానంగా ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో అదానీ ప్రభావం కనిపిస్తున్నది. ఇప్పటికిప్పుడు ఏదో అయిపోతుందని కాదు కానీ, తమ దేశ చట్టాల ప్రకారం కేసును అమెరికా ముందుకు తీసుకువెళ్తే మాత్రం పెను ప్రకంపనలు తప్పవు. ఇతర ప్రయోజనాలు ఆశించి మన దేశంలో లాగానే వ్యవహరిస్తే మాత్రం అదానీ వివాదం టీ కప్పులో తుఫాన్ వలె ముగిసిపోతుంది. విద్యుత్ ఒప్పందాల్లో రూ.2 వేల కోట్ల వరకు లంచాల ఆరోపణలపై గౌతమ్ అదానీతో పాటు సాగర్ అదానీ, వినీత్ జైన్, రంజిత్ గుప్తా, సిరిల్ కబా నెస్, సౌరవ్ అగర్వా ల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్ సహా ఎనిమిది మందిపై కేసులు నమోదయ్యాయి. అమెరికా న్యాయవిభాగం అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలు అందుబాటులో ఉన్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ఒప్పందాల్లో లంచాల వ్యవహారంపై కేసు అమెరికాలో నమోదు కాగా, ఆ కంపెనీ కార్యకలాపాలు భారత్‌లో నిర్వహిస్తున్నది. విద్యుత్ ఉత్పత్తి చేసేదీ, వినియోగించేదీ ఇక్కడే. ఒప్పందాలు చేసుకున్నదీ ఇక్కడి రాష్ట్రాలతోనే. అయితే అమెరికాలో కేసులేమిటి? అమెరికాకు ఏం సంబంధం? అనే సందేహాలు కలుగవచ్చు. గ్రీన్ ఎనర్జీ కోసం అదానీ కంపెనీ అమెరికన్ల నుంచి కూడా నిధులు సేకరించింది. అందుకోసం అదానీ కంపెనీ గురించి ఆ దేశంలో ఇన్వెస్టర్లకు సమాచారం ఇచ్చారు. తమ కంపెనీ లంచాలకు వ్యతిరేకమని, విలువలు పాటించామని తప్పుడు సమాచారం ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ. లంచాల వ్యవహారం మన దేశంలోనే జరిగినా.. అది అమెరికా నిబంధనలకు విరుద్ధం. కాబట్టి, అమెరికా చట్టాల ప్రకారం కేసులు అక్క డ నమోదయ్యాయి. అదే భారత్‌లో అయితే గతంలో వచ్చిన ఆరోపణలు టీ కప్పులో తుఫాన్‌లా ముగిసినట్టే ఇప్పుడూ అలాగే ముగిసేవి. కానీ, ఇప్పుడు కేసులు నమోదైంది అమెరికాలో కాబట్టి అంత సులువుగా సమసిపోతాయనే అంచనాకు రాలేం. రెండు దేశాల మధ్య సంబంధాలు, ఇతర అనేక అంశాలు ఈ కేసుపై ప్రభా వం చూపుతాయి. బైడెన్ శకం మరో రెండు నెలల్లో ముగిసిపోయి.. ట్రంప్ శకం ప్రారంభం కానున్నది. దీనిపై బైడెన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదు. రెండు నెలల్లోనే నిర్ణయాలు వెలువడతాయా? లేక ట్రంప్ పగ్గాలు చేపట్టేదాకా కేసు కొనసాగుతుందా అనేది కూడా మనం చెప్పలేం. 'ఓటుకు నోటు కేసులో ఏకంగా ఎమ్మెల్సీనే కొనేందుకు రూ.50 లక్షల నగదుతో పట్టుబడ్డ రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని మరీ ముఖ్యమంత్రిని చేశారు. రూ.2 వేల కోట్ల లంచం ఆరోపణలు వచ్చిన అదానీ ఒకవేళ కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అతడిని ప్రధానమంత్రిని చేసేవారా?' అని నెటిజన్లు రాహుల్‌గాంధీని ఒక ఆట ఆడుకుంటున్నారు. ఒకవైపు న్యాయస్థానాల్లో కేసు నడుస్తుండగా నే దేశంలో జోరుగా రాజకీయాలు సాగుతున్నాయి. రాజకీయ పక్షాలు ప్రతి అంశం నుంచి ప్రయోజనాలను ఆశిస్తాయి. అమెరికా కోర్టు అదానీ అరెస్టుపై ప్రకటన చేయగానే ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించా రు. ఒక ముఖ్యమంత్రిపై రూ.10-15 కోట్ల ఆరోపణలు రాగానే అతన్ని అరెస్టు చేశారని, మరి రూ.2 వేల కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినా అదానీని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయ న ప్రశ్నించారు. నిజమే ఎలాంటి ఆధారాలు లేకపోయినా లిక్కర్ స్కామ్ అంటూ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. అదే విధంగా ఝార?ండ్ సీఎంనూ అరెస్ట్ చేశారు. మరి అమెరికా వంటి అగ్రరాజ్యం కోర్టు చెప్పినా అదానీని ఎందుకు అరెస్టు చేయడం లేదు. రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలో న్యాయం ఉన్న ది. అయితే ఆయన వేసిన ప్రశ్నకు కౌంటర్‌గా సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు సంధించిన ప్రశ్నలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి. 'అదా నీ విద్యుత్ ఒప్పందాల కోసం లంచాలు ఇవ్వజూపారనేది ఆరోపణలు మాత్రమే. నిజం కావచ్చు, కాకపోవచ్చు. ఆరోపణలకే అదానీని అరెస్టు చేయాలని రాహుల్ పట్టుబడుతున్నారు. మరి ఏకంగా ఓటుకు నోటు కేసులో శాసనమండలి సభ్యుడిని కొనేందుకు రూ.50 లక్షల నగదుతో దొరికిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ముఖ్యమంత్రిని చేశారు. మరి రూ.2 వేల కోట్ల లంచం ఆరోపణలు వచ్చిన అదానీ ఒకవేళ కాంగ్రెస్‌లో ఉండి ఉంటే అతన్ని ప్రధానమంత్రిని చేసేవారా?' అని నెటిజన్లు రాహుల్‌గాంధీ ని ఆడుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకులు అదానీ వ్యవహారంలో మోదీని తప్పుబడితే.. బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డిని ఆడుకుంటున్నారు. అదానీ వ్యవహారంలో మోదీని తప్పుపట్టేవారు.. రూ.వంద కోట్ల విరాళం అదానీ నుంచి తీసుకున్న వ్యవహారంలో, అదానీతో చేసుకున్న ఒప్పందాల వ్యవహారంలో రేవంత్ రెడ్డిని ఎందుకు తప్పుబట్టడం లేదని, అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని బీజేపీ నాయకులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. అదానీ కేసు ఎలా ముగుస్తుందనేది అమెరికా కోర్టు నిర్ణయిస్తుంది. ఈ లోపు రాజకీయ పక్షాల న్నీ తమ పార్టీల కోణంలో రాజకీయం చేస్తున్నా యి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ.. అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించారు. గతంలో రాహుల్ కూడా అదానీపై ఆరోపణలు చేశారు, ఎన్నికల సమయంలో ట్రక్కుల్లో అదానీ నుంచి నోట్ల కట్టలు రాగానే మౌనం వహించార ని మోదీ ఆరోపించారు. ఈ ఆరోపణల ప్రకారం కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు పంపించిన అదానీకి ఇప్పుడు బీజేపీ ఏకంగా అధికార ప్రతినిధిగా అం డగా నిలవాల్సిన అవసరమేమిటి? ట్రక్కుల్లో నోట్ల కట్టలు పంపించే అదానీపై ప్రభుత్వం ఎం దుకు చర్య తీసుకోవడం లేదు? అంటే ప్రధాని స్థాయి వాళ్లు కూడా ఎన్నికల్లో నోటికి వచ్చింది మాట్లాడుతారన్న మాట. వారు కూడా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తారన్న మాట. ఈ లంచాల వ్యవహారంతో ఏపీకి కూడా సం బంధాలు ఉండటంతో టీడీపీ అనుకూల మీడి యా అదానీ కన్నా జగన్‌నే ఎక్కువగా టార్గెట్ చేస్తున్నది. జగన్ హయాంలో జరిగిన ఒప్పందా ల్లో అదానీ లంచాలు ఇచ్చారని టీడీపీ ఆరోపిస్తు న్నది. అదే నిజమైతే ఆ ఒప్పందాలను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రద్దు చేస్తుందా? రాజకీయ విమర్శలే తప్ప ఒప్పందాల రద్దు వంటి చర్యలు ఉండవనిపిస్తున్నది. ఓ సినిమాలో చిరంజీవి ఫ్యాన్‌గా రవితేజ నటిస్తాడు. తన మీద చేయి వేయడం అంటే ఆల్మోస్ట్ చిరంజీవి మీద చెయ్యి వేసినట్టేనని రవితేజ అంటాడు. అదానీ ఒప్పందా లు రద్దు చేసుకోవడం అంటే ఆల్మోస్ట్ మోదీతో బాబు ఒప్పందాలు రద్దు చేసుకోవడమే. ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న ఏపీ ప్రభుత్వం ఒప్పందాన్ని రద్దు చేసుకొని మోదీకి దూరమయ్యే అవకాశమే లేదు. టీడీపీ, దాని అనుకూల మీడియా అదానీ, మోదీలను మినహాయించి జగన్‌పై విమర్శలకే పరిమితమవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే.. అదానీ బృందంపై అమెరికా లో కేసు వార్త బయటకు రాగానే దేశీయ స్టాక్ మార్కెట్ విలవిలలాడిపోయింది. అదానీ గ్రూప్ కు చెందిన అన్ని స్టాక్స్ 10-20 శాతం వరకు పడిపోయాయి. ఈ ప్రభావం మొత్తం మార్కెట్‌పై చూపింది. మరుసటి రోజు మార్కెట్ కోలుకున్నా అదానీ గ్రీన్ ఎనర్జీపై మాత్రం నీలినీడలు అలానే కమ్ముకున్నాయి. మోదీ ఉన్నంతవరకు అదానీకి ఏమీ కాదనే మాటలు చాలా బలంగా వినిపిస్తున్నాయి. నిజంగా అదానీ లంచం ఇచ్చా రా? లేదా? అనేది అమెరికా కోర్టు తేలుస్తుంది. అయితే, మన దేశంలో ఒక పాన్‌షాప్ పెట్టాల న్నా, ఇల్లు కట్టుకోవాలన్నా ఎవరో ఒకరికి లం చం ఇవ్వక తప్పదు. ఇవ్వకపోతే పని ముందుకు సాగదు. ఈ విషయం మనందరికీ అనుభవమే. లంచం ఇచ్చారా? లేదా? అనేది దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

# మానుకోటలో లగచర్ల లడాయి



తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నారా? మరో మహత్తర పోరాటానికి తెలంగాణ గడ్డ నాంది పలకబోతున్నదా? గతంలో జరిగిన ఉద్యమాలు పునరావృతం కాబోతున్నయా? రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఔననే సమాధానం చెప్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో జరుగుతున్న నిర్బంధకాండపై, గిరిజనుల భూ పోరాటానికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా యుద్ధభేరీ మోగడం గమనార్హం. లగచర్లలో తిరుగుబాటు రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టించడమే కాదు, ఊరూరా తిరుగుబాటు ఉద్యమాలకు ఊపిరిపోసింది. మహబూబాబాద్‌లో గిరిజనులంతా ఏకమై ఈ నెల 25వ తేదీన గిరిజన సభ నిర్వహించబోతున్నారు. లంబాడ గిరిజను లు లగచర్లకు తోటి గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకొని, వారికి సంఘీభావం గా ఆ సభ నిర్వహించనున్నారు. అందుకే గిరిజన బిడ్డలకు జరిగిన అన్యాయంపై చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. లగచర్ల గిరిజన రైతులకు మద్దతుగా మహబూబాబాద్ గిరిజను లు సభ నిర్వహిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో వణుకు పుడుతున్నది. ఆ సభకు అనుమతి ఇవ్వకపోవడమే అందుకు తార్కాణం. లగచర్ల లడాయి ఇక రాష్ట్ర లడాయిగా మారబోతుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఎందుకంటే 20వ తేదీన ఆ సభను నిర్వహించాలని గిరిజనులు అన్నిరకాలుగా సమాయత్తమైతే, అర్ధరాత్రి సభ అనుమతులను పోలీసులు రద్దుచేసి తమ నియంతృత్వాన్ని, నిరంకుశత్వాన్ని చాటుకున్నారు.

అర్ధాంతరంగా సభ అనుమతిని ఎందుకు రద్దు చేశారనడిగితే%ొ% పైనుంచి ఆదేశాలు వచ్చిన ట్టు పోలీసులు చెప్పుకొచ్చారు. అయినా గిరిజన ప్రజలు ఏ మాత్రం అదరకుండా, బెదరకుండా ఎలాగైనా సభ నిర్వహించాలని ప్రతిపక్ష పార్టీ నేతల వారి సూచనల తో మహబూబాబాద్ రైతులు కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేశారు. లగచర్ల గిరిజన రైతు లకు మద్దతుగా సభ నిర్వహించేందుకు మాకు అనుమతులు ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకు న్నారు. వారి మొరను ఆలకించిన రాష్ట్ర అత్యున్న త న్యాయస్థానం ఈ నేల 25వ తేదీన సభ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో గిరిజనుల న్యాయ పోరాటం ఫలించింది. తమ కు, తమ గళాలకు స్వాతంత్ర్యం వచ్చిందన్నట్టుగా, తాము తొలి విజయం సాధించామన్నట్టుగా, సమరోత్సాహంతో గిరిజనులు సభ ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు. ఎక్కడో జరిగిన లగచర్లకు, ఇక్కడ ఉన్న మానుకోటకు సంబం ధం ఏమున్నదనే ప్రశ్న అన్ని వర్గాల్లో రావచ్చు. అయితే, లగచర్ల లడాయి ఒక్క కొడంగల్‌కే పరిమితం కాలేదు. అది రాష్ట్రమంతటా విస్తరించిం ది. అందులో భాగంగానే మానుకోటలో సభ జరుగనున్నది. తెలంగాణ ఉద్యమం కూడా మానుకోట నుంచే మలుపు తిరిగిందన్న వాస్తవాన్ని ప్రభుత్వ యంత్రాంగం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవావాలి. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే మానుకోట గిరిజన రైతులు మరో ఉద్యమానికి ముగ్గు పోస్తున్నట్టే అనిపిస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకున్నా.. మహబూబాబాద్ గిరిజన సభలో వక్తలు తెలిపే సంఘీభావం, ఆ సభలో చేసే గిరిజనుల తీర్మానాలు లగచర్ల రైతులకు కొండంత భరోసాను ఇవ్వనున్నాయి. మానుకోట ప్రజలు, బీఆర్ఎస్ నేతలే కాదు, మహబూబ్‌నగర్ నుంచి ములుగు దాకా, మధిర నుంచి మెదక్ దాకా%ొ% యావత్ రాష్ట్ర రైతాంగం లగచర్ల కర్షకులకు అండగా నిలవనున్నదనే సంకేతాలు యువనేత కల్వకుంట్ల తారక రామారావు నోట వెలువడనున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి న తర్వాత, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నాక రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రైతులు పడుతున్న అవస్థలు చెప్పనలవి కాదు. నేడు లగచర్ల ఘటన కూడా అచ్చం అలాగే తలపిస్తున్నది. ఫార్మా విలేజీ కోసం రైతుల భూములను కాంగ్రెస్ సర్కార్ గుంజుకుంటున్న తీరు, వారిపై పోలీసులు చేస్తున్న దాష్టీకాన్ని చూస్తుంటే రజాకార్లే గుర్తుకొస్తున్నా రు. ఇదిలా ఉంటే సీఎం సొంత నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అంతేకాదు, తమ చావుకు కారణం సీఎం, అతని అన్నదమ్ములేనని వాంగ్మూలం రాసి చనిపోతున్నారు. ఇంతటి విషాదం ఈ ప్రజాస్వా మ్య దేశంలో నేనెప్పుడూ చూడలేదు. అయినా ఈ ఘటనపై ముఖ్యమంత్రి కాని, ఆయన మంత్రివర్గం కాని స్పందించడం లేదంటే రైతులపై వారికి ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. రైతులకు రుణమా ఫీ చేశామని ప్రగల్భాలు పలుకుతూ పల్లెలకు పోతున్న కాంగ్రెస్ నాయకులను తరుముతున్నా రు. ఇదిలా ఉంటే విద్యుత్ కోతలు గురించి ఎంత తక్కువ చెప్తే అంత మంచిది. సబ్సిడీలను నిలిపివేయడంతో రైతులు, రైతు కూలీలు కాంగ్రె స్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. మొత్తంగా ఆకలిచావులు, ఆత్మహత్యలతో రాష్ట్రం తెల్లవారు తున్నది. ఏడాది కూడా పూర్తవకుండానే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసిగి వేసారిపోయారు. అందుకేనేమో నాడు నిజాం సర్కారుకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం సాగినట్టే.. నేడు రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. తెలంగా ణ గడ్డ మీద భూ పోరాటాలు, ఉద్యమాలకు రైతులు కదం తొక్కుతున్నారంటే.. రేవంత్ నేతృత్వంలోని ఈ నెనరు లేని కాంగ్రెస్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డట్టే లెక్క.

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

నేటి ఔత్సాహిక యువతరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సత మవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణం లోనే చూస్తున్న. ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలి పేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. ఐతే కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారి పోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చి వాళ్ళేననేది నిపుణుల అంచనా అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్ గా వుండేవాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ?! ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి పేరుపిచ్చి, సినిమాల పిచ్చి.. గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతి వాగుడు, మితిమీరిన కోపం... వైద్య పరి భాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇోమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించు కోలేకపోవడమే రుగ్మతను తెచ్చి పెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంత వరకు ఎవరూ మనని తప్పుపట్టరు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభ మవుతుంది. మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. 1). సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం.... కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. 2). అమ్నోసియా... ఇది కూడా సర్వసాధారణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చి పోతుంటారు. 3). ఆస్పర్జెర్స్ సిండ్రోమ్.... వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. 4). మహా ఒత్తిడి... ఈ ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోష కరమైన పండుగలు ఇతరత్రా ఏవి వచ్చినా వాటిని జరుపు కునేందుకు ఆసక్తి చూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మ హత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. 5). ఓసీడీ... ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్... అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే

ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకో వలసిన అవసరం ఉంటుంది. మెదడులో సంకేతాలు ఒకచోట నుండి మరొకచోటకు సరిగా పంపబడుతూ ఉండవు, మానసిక అనారోగ్య లక్షణాలకు దారి తీస్తాయి. జన్యు శాస్త్రం... కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల మరియు ఇతర అంశాల వల్ల %-% అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి. అంటు రోగాలు... మెదడు దెబ్బ తినడానికి మరియు మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగి వుంటాయి. ఉదాహరణకు పీడియాట్రిక్ ఆటో ఇమ్యూన్ న్యూరో సైకియాట్రిక్ డిజార్డర్ (పి.ఏ.ఎన్.డి.ఏ) గా పిలువబడే పరిస్థితి పిల్లలలో స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా అనేది అబ్సెస్సివ్-కంపల్సివ్ డిజార్డర్ (నిరంతరం ఒకే భావంతో ఉండే స్థితి-తప్పనిసరి, మెదడులో లోపాలు లేక గాయం...మెదడులో లేక మెదడు లోని కొన్ని భాగాలలో లోపాలు కలుగడం లేక గాయాలు కలిగి వుండడం అన్నది కొన్ని మానసిక రుగ్మతలతో సంబంధం కలిగి ఉంటుంది.


రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బాలకృష్ణుని లీలాభిరామం!

శుకుడు పరీక్షిత్తుతో రాజా! ఒకనాడు తల్లి యశోద పెల్లుబికిన ప్రేమతో చేపు వచ్చిన పాలను ఒడిలో పరున్న నల్లనయ్యకు తాగించింది. ఆ కల్లిబొల్లి పిల్లవాడు అల్లరిగా చిరునవ్వుతో నిద్ర వస్తున్నట్టు మెల్లన లీలగా ఆవులించాడు. కొండగుహ వంటి వాని నోటిలో- అవని, ఆకాశం, జ్యోతిర్మండలం, సూర్యచంద్రులు, పంచభూతాలు, పయోధులు, పర్వతాలు, సర్వనదులు, చరాచర బ్రహ్మాండమంతా కనిపించింది. యశోద అరమోడ్పు కళ్లతో నివ్వెరపోయింది. 'అమ్మా! నేను పాలు తాగుతున్నానంటే నాలో ఉన్న, 'అంతస్థం యస్య విశ్వం సురనర ఖగ గో భోగి గంధర్వ దైత్యైః'- (విష్ణు సహస్ర నామ స్తోత్రం) నేనే అయిన విశ్వమంతా కూడా నీ స్తన్యాన్ని పానం చేస్తోంది' అని సూచించడమే ఈ లీలా పరమార్థం. బలరామకృష్ణులు పెరిగి పెద్దవాళ్లు అవుతున్నారు. తన ఈడు బాలురతో బాల్యక్రీడలు మరగి గోకులంలోని ఆ బాలగోపాలన్నీ చాలా చక్కగా ఆనంద డోలికలలో ఓలలాడిస్తున్నారు. వచ్చీరాని ముద్దుమాటల ముచ్చట్లతో పరమ సుఖానికి ఉన్న సరిహద్దులను చెరిపేస్తున్నారు. 'నాన్నలూ! ఏదీ! నాట్యమాడండి' అని ఇందు వదనలు- గోపికలు అంటే చాలు, వెంటనే కందువ- చతురతతో చేతులు, కాళ్లు అందంగా కదుపుతారు. వారిని ఆలోకించే- చూచే కొద్దీ గోకులంలోని లోకులందరికీ ఒక నిరాకుల- స్వస్థమైన తన్మయత్వం కలుగుతోంది. ఈ బాలలీలా వర్ణనంలో పోతన, భగవత్ వాసుదేవ తత్త్వాన్ని భాసురంగా ద్యోతన పరచే- ప్రకాశింపజేసే నూతన స్ఫురణ కల అమూలకాలైన అనేక అమూల్య కందాలను ఎంతో అందంగా వెలయించాడు%ొ

'నగవుల నవిద్య పోఁడిమి
నగుబాటుగఁ జేయనేర్చు నగవరి యంతన్
నగు మొగము తోడ మెల్లన
నగుమొగముల సతులఁజూచి నగనేర్చె నృపా!'

రాజా! బాలకృష్ణుడు చిరునవ్వు చిందిస్తే జన్మజన్మల చాల దట్టమైన అజ్ఞానం ఒక్కపెట్టున నవ్వుల పాలైపోతుంది. విజ్ఞానం పుట్టుకొస్తుంది. అట్టి లోకాంతరంగుడు- సర్వజీవ అంతర్యామి అయిన శ్రీకాంతుడు ఇంతటి వింత బాలకుడై తనను చూచి నవ్వే- ఆనందించే గోపకాంతలను గాంచి రవ్వంత నవ్వడం నేర్చాడు.



ఆధ్యాత్మికం

## టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు

# శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్

- సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తో రైతులకు అధిక లాభం
- ఆర్థిక వనరులు సమకూరుస్తూ ఒక్కో హామీ అమలు చేస్తున్నాం
- ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో రిజర్వాయర్ నిర్మించే స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు





**పెద్దపల్లి, నవంబర్ 24 ( ది క్రైమ్ న్యూస్ ):** టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం ధర్మారం మండలంలో పత్తిపాక గ్రామంలో నిర్మించు ప్రతిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా పెద్దపెల్లి జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని ఆలోచనతో ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూ సేకరణ ప్రతిపాదనలు , ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2 లక్షల 40 వేల ఎకరాల స్థిరీకరణతో పాటు నూతనంగా 10 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.టెయిల్ ఎండ్ ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందనిమంత్రి అన్నారు.గతంలో కూడా జిల్లాకు ఆయకట్టు అందించే ఎస్ ఆర్ ఎస్ పి, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మాలేరు డాం ప్రాజెక్టులను తమ హయాంలోని నిర్మించామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగుల వేస్తుందని, రైతులతో సంప్రదింపులు జరుగుతూ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా మన రైతు సోదరులు అత్యధికంగా వరి సాగు జరిగే ఉత్పత్తి సాధించారని, వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని, తమ ప్రజా ప్రభుత్వం రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం ధాన్యం వడ్లకు బోనస్ రైతులకు అందుతుందని, ఈ కార్యక్రమం వల్ల రైతులు చాలా సంతోషంతో ఉన్నారని మంత్రి తెలిపారు.ఆర్థిక వనరులను సమకూరుస్తూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని అన్నారు. మన జిల్లా నుంచి గోదావరి జిల్లాలో తరలిస్తూ ఇక్కడ ఆయకట్టు పెంచడంలో గత ప్రభుత్వాలు ఘోర వైఫల్యం పొందాయని, మన దగ్గర బ్యారేజీలు నిర్మించినా ఎటువంటి అదనపు ఆయకట్టు రాలేదని అన్నారు. ధర్మపురి నియోజక వర్గంలోనే శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రభుత్వంతో మాట్లాడి యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను మంజూరు చేయించారని, తన శాసనసభ పరిధిలోని ఆరోగ్యం, పాఠశాలలు రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్), నవంబర్ 24:-** మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో నిర్వహించనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం "మాలల సింహాగర్జన" బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా 2014 జూన్ 2 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్టంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బందు లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియను ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో ఆర్డినేటర్ కొవ్వూరి వేణు, జంజర్ల జ్ఞాని, నాయకులు దార మధు, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, గంధం కృష్ణ, ఆటో నర్సయ్య, కూనమల్ల రాజనర్సు, మట్ట శంకర్, అంబటి కొండాల్, మంగ సంతోష్, మెరుగు కుమార్, పలిగిరి చందర్, సుంకిత సదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 27న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు సులభ కార్మికుల ధర్నా

## - సులభ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు ఐఎఫ్టియూ పిలుపు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** నవంబర్ 27వ తేదీ నా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగే సులభ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు పిలుపునిస్తుంది. సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి హ్యాండ్ వార్ లో సులభ ఇంటర్నేషనల్ సంస్థకు ఇవ్వడం జరిగింది. దీనివల్ల ఒక్క కాంప్లెక్స్ కు సుమారు 25 వేల రూపాయలు సింగరేణి యాజమాన్యం సులభ ఇంటర్నేషనల్ సంస్థకు చెల్లిస్తుంది కానీ ఇక్కడ పనిచేస్తున్న కార్మికునికి 15000 రూపాయలు ఇచ్చి అది కూడా 30 రోజులు అక్కడనే పనిచేస్తాడు వీరికి నేటికీ పిఎఫ్ బోనస్ వైద్యం ఇన్సూరెన్స్ ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదు వీరు చేస్తున్న పని వల్ల వచ్చే రోగాలకు బారిన పడి కొంతమంది కార్మికులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి కానీ వీరిని పట్టించుకున్న పాపాన పోలేదు కాబట్టి వీరి సమస్యలను పలుదపాలుగా సింగరేణి ఎండి కి డైరెక్టర్స్ కు జి ఎం సి లకు లోకల్ జిఎం లకు విన్నవించినప్పటికీ పరిష్కారం కానందున తిరిగి నవంబర్ 27వ తేదీన కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాలని ఐఎఫ్టియు భావించి ఈరోజు డివిజన్ల సులభ వర్కర్లను కలవడం జరుగుతుంది ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు చెప్పడం జరుగుతుంది నేడు సెంటనరి కాలినీ లో నాలుగు సులభ కాంప్లెక్స్ కార్మికులను కలవడం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారయ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వన భోజనాలు ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి

## - కార్పొరేటర్ రోజాదేవి రంగారావు





**కూకట్‌పల్లి నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** కార్తీక మాసం సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి లోని పాత శివాలయం వద్ద 9వ సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్‌లో శేషాద్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన భోజనాల కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని.ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తిక వనభోజనాలు మనకు అందిస్తాయని అన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలు, హైందవ సాంప్రదాయాలను అనుసరిస్తున్నామని ఆయుర్వేదిక శాస్త్రం ప్రకారం మంచు కురిసే వేళలో ఉసిరి చెట్టు కింద భోజనాలు వండుకొని ఆరగించడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందుతామని తెలిపారు.

# సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుని ఎంపిక

## - సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పూదరి సత్యానారాయణ గౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్24:** సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యానారాయణ గౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం ఫతేమైదాన్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షునిగా కానుగంటి సురేష్ కుమార్, ప్రధానకార్యదర్శిగా రిక్కల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మినం వికేష్ కుమార్ లు ఎంపిక కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యక్షునిగా పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు సంయుక్త కార్యదర్శిగా గన్ను విజయభాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా కరుణాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. నూతన కార్యావర్గాన్ని సీఈఓ ప్రేమ్ రాజ్ శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

# కుంట రామచంద్రయ్య స్మారకర్థంగా సిమెంట్ బెంచీలు వితరణ

## - సిమెంట్ బెంచీలు, ప్రారంభించిన పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ఎండీ మంజుర్ లోంక కేసారం గ్రామ మాజీ సర్పంచ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్24:-** రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు కుంట రామచంద్రయ్య స్మారకర్థంగా వారి కుమారుడు కుంట కుమారస్వామి ఆధ్వర్యంలో పన్నూర్ మెయిన్ సెంటర్‌లో 2 సిమెంట్ బెంచీలు, మార్కెట్ పరిధిలో 2 సిమెంట్ బెంచీలు,పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 2 ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ లొంక కేసారం గ్రామ మాజీ సర్పంచ్ ఎండీ మంజుర్‌లు ప్రారంభించారు. సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసినందుకు పన్నూర్ గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవారామస్వామి, ముత్యాన్న, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని ఎడ్యుకేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం

• ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టభద్రుల యాదగిరి శేఖర్ రావు








**కరీంనగర్ టౌన్, నవంబర్24(ది క్రైమ్ న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలోని ఎడ్యుకేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టభద్రుల యాదగిరి శేఖర్ రావు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగి మంచిగా రాణించాలంటే టీచర్ల పాత్ర ఎంత ఉందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు ఎప్పుడు గమనిస్తూ ఉండాలని చెప్పారు. పిల్లలు చదువులో ఉన్న శ్రద్ధ ఏ సబ్జెక్టుల వారిగా ఎంతవరకు ఉందనేది ఇంటికి వచ్చాక ఒకసారి చెక్ చేయాలని కోరారు. చదువుతో పాటుగానే పిల్లల్లో ఉండే సృజనాత్మకతమైన అంశాలు ఏవైనా ఉంటే వాటిని గుర్తించి ప్రోత్సహించాలని చెప్పారు. చదువుతో పాటుగా ఆటల్లో రాణించేలా వారిని ప్రోత్సహించలని కోరారు. చదువులో వచ్చే మార్పులే వారి కొలమానంగా తీసుకోవద్దని సూచించారు. పెద్దలపట్ల మరియు సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. సెల్ ఫోన్లు వాడడం వల్ల వచ్చే అనర్థాలను ముందుగా గుర్తించి సెల్ ఫోన్ లకు దగ్గర అవ్వకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రస్మా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ మానకొండూరు మండల ట్రస్మ అధ్యక్షుడు రవీందర్ తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాంపల్లిలో సమావేశమైన సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షుని ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. సిరిసిల్ల జిల్లా వివిధ మండలాలకు చెందిన సుమారు 100 మంది కరస్పాండెంట్లు పాల్గొని ముక్తకంఠంతో తమ మద్దతును యాదగిరి శేఖర్ రావుకు ప్రకటిస్తున్నామని తెలిపారు. తమకు కష్ట కాలంలో ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు ట్రస్మా బాద్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస వన మహోత్సవం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో గల సానా గార్డెన్లో కార్తీకమాస వనమహోత్సవం ఆదివారం కమ్మ కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న ఆంధ్ర నుండి వలస వచ్చిన కమ్మ కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమ్మవారి కార్తీక వన సమార మహోత్సవంలో పెద్దపెల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కమ్మ కులస్తులు సుమారు 250 మంది వన మహోత్సవం నిర్వహించి వనభోజనాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉసిరి చెట్టుకు పూజ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరు కలిసి ఒకే చోట కార్తీకమాసం వనభోజనాల్లో పాల్గొన్నారు. ఇందులో పెద్దపెల్లి జిల్లాలో నివసిస్తున్న వ్యవసాయదారులు ,సింగరేణి, ఉద్యోగులు ఎన్టీపీసీ, ఎఫ్సీఐ, గోదావరిఖని, ప్రశాంత్ నగర్, మారుతి నగర్ ,శ్రీరామ్ నగర్ ,నుండి భారీ ఎత్తున తరలివచ్చారు. అలాగే చిన్నారులు చేసిన భరతనాట్యం కూచిపూడి నృత్యం పలువురిని ఆకర్షించింది. అలాగే చిన్నారులకు నిర్వహించారు. క్విజ్ పోటీలను నిర్వహించి చిన్నారులకు బహుమతులను అందజేశారు. కమ్మ కుల బంధువులు అందరూ కలిసి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా గార్డెన్ అధినేత సానా రామకృష్ణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కులస్తుల రాష్ట్ర సంఘం కమిటీ సభ్యుడు వేణుగోపాల్ శావ నరసింహారావు, పెద్దపల్లి జిల్లా కమిటీ మన్నె రవికుమార్, కంటిపూడి రామకృష్ణ, ముప్పారపు శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట రాంబాబు, కట్ట రామారావు, వెంకటరమణ, గుడవర్తి గోవిందు ,పెండ్యాల రాంబాబు, సూర్యదేవర జ్యోతి, మండల వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.








# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ...



**జమ్మికుంట నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ప్రాంగణంలో డిసెంబరు ఒకటిన జరగబోయే మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాలల సింహ గర్జన సభ స్టేట్ కో చైర్మన్ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి వెల్లి డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్లో జరగబోయే సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది గత 30 ఏళ్లుగా మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల మరియు మాల అనుబంద కులాల సభ్యులందరూ హైదరాబాద్ పట్టణంలో మాలజన జాతరను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శీలం రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు అందరూ ప్రతి ఇంటి నుంచి సద్ది కట్టుకొని రావాల్సిన అవసరం ఉందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మాలల సంఖ్యను తక్కువ చూపించే కుట్ర జరుగుతుందని వందమంది ఉన్న మాలలను పదిమంది ఉన్నారని చూపించే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం మన మీద ఉందని తెలియజేయడం జరిగింది. కోడిగుడ్డు మొగిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందించి ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడపు సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలలందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలలో ఐక్యత చూపించి అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు కోడం సుధాకర్, ఎలబద్రి రాజమౌళి, తలగంప రాములు, పానుగంటి యాదగిరి, న్యాత ఆనంద్ ,మాదాసు మొగిలి, జాన్ వెస్లీ , రామ్ రాజబాబు,సుంకరి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కర్నే నర్సయ్య, భోగం చిరంజీవి, తాడం దిలీప్, నరేందర్, ఎలబద్రి సమ్మయ్య, పోతుల ఎల్లయ్య హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి మాల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**జమ్మికుంట నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** పదవ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డుల లో తొమ్మిది లక్షల వ్యయంతో రాజ బోస్ ఇంటి నుండి వడ్డే కనుకయ్య ఇంటి వరకు జయ భారతి స్కూల్ నుండి పొన్నగంటి విజయలక్ష్మి ఇంటి వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణం కోసం పదో వార్డు కౌన్సిలర్ పొన్నగంటి విజయలక్ష్మి తో కలిసి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పదో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం పనులు ఇప్పటికే దాదాపు పూర్తి చేసినట్లు మిగిలిన రోడ్లకు 9 లక్షల రూపాయల వ్యయంతో భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు వార్డు అభివృద్ధికి సహకరించిన వార్డు ప్రజలకు మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు వార్డుల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు...




**జమ్మికుంట నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి, బాబురావుల సమక్షంలో ఆదివారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా (కన్వీనర్ ) సౌడమల్ల యోహాను, కార్యదర్శిగా కో కన్వీనర్) యెబూషి సంపత్ లు నియోజకవర్గ మహాసభలు జరిగే వరకు ఈ యొక్క కమిటీ కొనసాగిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో జర్నలిస్ట్ అందరం ఐక్యంగా ఉంటూ మనం ఎదుర్కొంటున్న సమస్యలను ,మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, పంతాటి రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, అరికెల్ల భానుచందర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్,దయ్యాల సుధాకర్, కొక్కుల శ్రీరాములు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, కందుకూరి రాజు, నాగపురి రాజు, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీకృష్ణ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిడ్డలు చూడాల్సిన చిత్రం 'కేసీఆర్'

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన వరకు జరిగిన యధార్థ సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించే కేసీఆర్ సినిమాను ప్రతి తెలంగాణ బిడ్డ చూడాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. శనివారం సాయంత్రం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలోని ఎస్ఆర్ సినిమాస్‌లో ప్రత్యేక షో ప్రదర్శించారు. ఈ సినిమాను స్థానిక బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులతో కలిసి ఆయన తిలకించారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధితోపాటు ఉద్యమ సన్నివేశాలను సినిమా రూపంలో మళ్లీ చూపించిన నిర్మాత, దర్శకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

## వెంటనే దళిత బంధు అమలు చేయాలి...

- దళితులకు అండగా అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడతాను
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**హుజురాబాద్ నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడటంలో పీహెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్పా నిజాలు రావడంలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మహారాష్ట్రలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే గుణపాఠం చెప్పారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ సభలో దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అటు దేవుళ్ళను మోసం చేశారని, దేవుళ్ళ మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రికి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూని అయిపోయిందని, ఎక్కడ చూసినా అరాచకమే నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం తో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్యశ్యామలమైనయని వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై కూలిపోయిందని అపవాద వేశారని అన్నారు. కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి కి దీపం అయిందన్నారు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాళేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పరని ఆయన ప్రశ్నించారు. దీంతోపాటు మూసీ నదిలో కూడా 5 టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలింది అంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు జరిగాయని, ఇంకో మంత్రి కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు నీళ్లు అందిస్తామని ఎలా చెప్పారని అన్నారు. పైవన్నీ చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టుపై కావాలనే ముఖ్యమంత్రి అపవాదులు వేశారని ప్రజలందరికీ అర్థమైందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటికి కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో 10 ఏళ్లలో ఒకకోటి 54 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని అన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్సభలోనే నీళ్ల విషయంలో కెసిఆర్ ను పొగిడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులని అన్ని విధాల మోసం చేసిన ప్రభుత్వం వారోత్సవాలు ఎలా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలా కాలోనే ఫార్మస్ కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారని అన్నారు. 19జులై 2024 ఫార్మా సిటీ కి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారని అన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రాంతంలో గుడ్లు పెట్టని ప్రదేశమని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు పచ్చి అబద్ధమని, రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారని, రెండో విడత దళిత బందుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు కోసం హుజురాబాద్ లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టులను ఆపివేసి దళిత బంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు దళితులకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఆడ్ గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాజీ చైర్మన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల దశబ్దాల కల నెరవేరబోతోంది

**- పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి సర్వం సిద్ధం - పెద్దపల్లి ప్రాంత రైతన్నల నీటి కష్టాలు తీరనున్నాయి - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రైతన్నల దశబ్దాల కల నెరవేరబోతోందని పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి సర్వం సిద్ధమైందని దీంతో పెద్దపల్లి ప్రాంత రైతన్నల నీటి కష్టాలు తీరని ఉన్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పత్తిపాక ప్రాజెక్టును నిర్మిస్తామని గత 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్, మాజీ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావులదని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గార్లతో కలిసి ఆదివారం రోజున స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా జలాలను మెదక్ జిల్లాకు, సిరిసిల్ల ప్రాంతానికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత రైతాంగానికి తీరని మోసం చేశారని మండిపడ్డారు. పత్తిపాక ప్రాజెక్టు నిర్మిస్తామని స్వయంగా ఇక్కడికి వచ్చి సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు ప్రకటించి మాట చెప్పారని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని ప్రకటించిన ఈ దిశగా అడుగులు ముందుకు వేస్తోందని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మరియు తామంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారితో పత్తిపాక నిర్మాణం కోసం ప్రకటన చేయించడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీనివల్ల పెద్దపల్లి జిల్లాలో, నియోజకవర్గంలో ఎప్పటికీ సాగునీటి సమస్య ఉండదని, జిల్లాలోని శ్రీరాంసాగర్ డి 86, డి 83 కెనాల్ ల కాల్వ చివరి ఆయకట్టు వరకు పుష్కలమైన నీరు అందించడం



జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయని చెప్పారు. ఎగువ, దిగువ ప్రాజెక్టులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టును నిర్మించిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పంటలు ఎండిపోవాలని, ప్రాజెక్టులు నిర్మించవద్దని , తద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని బీఆర్ఎస్ నేతలు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని అన్నారు. వారు అలాగే ఏడుస్తూ రాజకీయంగా బొందలో కలిసిపోవడం ఖాయమన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి పెద్దపల్లి ప్రాంత రైతన్నల కష్టాలను తీరుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..

**- ఉద్యమకారుల మహాపాదయాత్రను జయప్రదం చేయండి..**
**- మాజీ టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని సత్యనారాయణ..**



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మాజీ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని సత్యనారాయణ డిమాండ్ చేశారు వైరాలో ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల పోరం (టి యు ఎఫ్) సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం తెలంగాణ ఉద్యమకారులమైన మేము అహర్నిశలు పోరాడమని పేర్కొన్నారు అదేవిధంగా తెలంగాణ ఉద్యమ కారుల పోరం కు సంబంధించి వైరా నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నికతో పాటు మండలంలో గ్రామ గ్రామాన కమిటీల నియామకాలను చేయనున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా ఖమ్మం జిల్లా టి యు ఎఫ్ అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వేములవాడ వరకు మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్టు ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో మాదినేని సత్యనారాయణ,దొంత నరసింహారావు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, చింతపల్లి జయరాజు బచ్చు రమణ, పోశం శ్యాం కుమార్, కన్నెగంటి హుస్సేన్, భూక్య వెంకన్న, రాయి హుస్సేన్, ఏపూరి గోపాలరావు,యరమల కోటిరెడ్డి తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

**- రూ.2.11 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**







**పెద్దపల్లి నవంబర్ 24 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15,16,17, 18 వార్డులల్లో రూ. 2.11 కోట్ల టియుఎఫ్ ఐడిసి నిధులతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులను స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నేతేట్ల కొమురయ్య, రాజం మహంత, కోలిపాక సంధ్య చిరంజీవి, కోలిపాక శ్రీనివాస్, నూగ్గిళ్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్, సయ్యద్ మసర్త్,సుభాష్ , శ్రీమాన్, తోట శంకర్, గంగుల వెంకటేష్, నామాని శ్రీనివాస్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వన భోజన కార్యక్రమంలో మంత్రి కొండా

**వరంగల్ (ది క్రైమ్ న్యూస్):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లోని చిల్డ్రన్స్ పార్క్ లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసిసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.



కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేఖ గారికి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సురేఖ గారిని నిర్వాహకులు సన్మానించి, జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి సురేఖ తిలకించారు. కళా ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులను అందించి, వారిని అభినందించి దీవించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, బిసిలు, గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అన్నారు. బిసిలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకే ప్రభుత్వం కుల గణన సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. వరంగల్ లో సర్వాయి పాపన్న విగ్రహం, బత్తిని మొగిలయ్య విగ్రహం ప్రతిష్టించేందుకు కృషి చేస్తానని అన్నారు. జనగామ జిల్లా ఖిలా షాపూర్ లోని ఖిలా షాపూర్ కోటను సంరక్షించేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. బిసిల సమస్యల పరిష్కారం దిశగా బిసిల ఐక్యవేదిక నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# తిమ్మాపూర్ మండల అఖిల పక్షాల సమావేశం...

## - తప్పకుండా హాజరుకావాలని విన్నపం

**కరీంనగర్ టౌన్, నవంబర్24(ది క్రైమ్ న్యూస్):** తిమ్మాపూర్ మండలం లోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నవంబర్ 26 న నిర్వహిస్తున్నట్లు సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు.తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని తాపాల నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్థిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనంలో జరిగే



ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు, ముఖ్య నాయకులు,ప్రజాసంఘాల నాయకులు, తాజా మాజీ ప్రతినిధులు, ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్, బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడ్పుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్, సీపీఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ, బిఆర్ఎస్ బోయిని తిరుపతి, నాయకులు సంగుపట్ల మల్లేశం, బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమాద్, ఉప్పులేటి రాజు, మాతంగి రాజయ్య, అలవాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి అధికారుల బానిసలు కాదు

- బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారుల వైఖరి ఖండిస్తున్నాం
- ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల వైఖరి రోజు రోజుకీ కక్షపూరితంగా ఉన్నదనీ కాంట్రాక్టు కార్మికులు అంటే కట్టు బానిసలుగా చూస్తున్న నేపథ్యం కొనసాగుతున్నదని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల మూలంగానే లాభాలు వస్తున్నాయని విషయాన్ని మరిచి కాంట్రాక్ట్ కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా చేయాలని అధికారులు అనేక కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రశ్నించే వారినీ, నిలదీసే వారిని కక్షపూరితంగా వ్యవహరించడం పనుల నుండి తొలగించడం, పని ప్రదేశాలు మార్చడం ముఖ్యంగా మహిళా కార్మికులను తీవ్ర వేధింపులకు గురి చేయడం కొనసాగుతున్నది. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తమ మాట వినలేదని తమకు బానిసలుగా వ్యవహరించలేదని కుట్రతో టెండర్ పరిధి దాటి బయట టెండర్లల్లోకి పనులకు వెళ్లాలని ఆదేశించడం అధికారుల నియంతృత్వానికి నిదర్శనం. ఇదే వైఖరి కొనసాగితే సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల నుంచి అధికారులకు ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. ఒక్కో అధికారి తమ ఇండ్లలో ముగ్గురు కాంట్రాక్టు కార్మికుల చేత వెట్టిచాకిరి పనులు చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది. సింగరేణి సంస్థ తమ సొంత జాగీర్ లాగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా మనుషులేనని అధికారులు గుర్తించాలని తెలియజేస్తున్నాము. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం అధికారులు వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యాజమాన్యానికి కార్మికులకు మధ్య కాంట్రాక్టర్ ఉన్నప్పటికీ ప్రత్యక్షంగా కార్మికులపై సింగరేణి యాజమాన్యమే నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నది. సమస్య వచ్చినప్పుడు మాకేం సంబంధం లేదని తప్పించుకునే సింగరేణి యాజమాన్యం వేదింపులలో మాత్రం మేమే ముందు అని అంటున్నది. అధికారులు ఇప్పటికైనా




కాంట్రాక్టు కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరిని మానుకోవాలని ఇండ్లలో పని చేయించుకునే విధానాన్ని స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నాం లేనట్లయితే సింగరేణి వ్యాప్తంగా అధికారుల వైఖరికి నిరసనగా కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హెచ్చరించారు.

# రెండో విడత దళిత బంధు ఆపింది పాడి కౌశిక్ రెడ్డి..

## - కాంగ్రెస్ దళిత నాయకుడు మైస మహేందర్

**జమ్మికుంట నవంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** దళిత బంధు పథకాన్ని ఆపింది ఆవేశం స్టార్ పాడి కౌశిక్ రెడ్డి అని కాంగ్రెస్ దళిత నాయకుడు మైస మహేందర్ అన్నారు. మైస మహేందర్ పాత్రికేయులతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన రాజకీయ పబ్బం గడిపేందుకు అమాయకులైన దళితులతో రాజకీయ చదరంగం ఆడుచున్నాడు గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో దళిత బంధును లబ్ధిదారులకు రాకుండా చేసింది మీరు కాదా ? కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా దళిత బంద్ ఇవ్వనని చెప్పడం లేదు దళితులను ఆగమాగం చేసేది మీరేనని చెప్పకనే చెప్పొచ్చు గత వారం రోజులుగా మీకు పని లేక ఎప్పుడో జూన్ లో వచ్చిన గవర్నమెంట్ ఆర్డర్ ను విడుదల చేసి మీ అనుచరులతో దళితులను అయోమయ స్థితిలోకి నెట్టాలని చూస్తున్నది నిజం కాదా, అయినా ఆ ఆర్డర్లో దళిత బంధు ఇవ్వను అనగా నీ దళిత బంధు పథకం నిలిపి వేస్తున్నామని గాని ఎక్కడ చెప్పలేదు ఎమ్మెల్యేగా ఉన్న మీకు ఇంగ్లీషు రాకపోతే అదే సర్కులర్ తెలుగులో పంపిస్తాను చదువుకో దళిత బంధు అప్లికేషన్ తీసుకుందామని మీ ఇంటికి పిలిపించుకొని ధర్నా చేసి గాయాలపాలు చేసి కేసుల పాలు చేసింది మీరు కాదా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల కు చేకూరాలంటే దానికో మార్గం ఉంటది జిల్లా కలెక్టర్ కు అయినా ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏ రోజైనా వినతిపత్రం అందజేశారా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కు వినతి పత్రం ఇచ్చి దళిత బంద్ రెండో విడత రాణి వారికి దళిత బందు ఇప్పిచ్చే ప్రక్రియ చేయడం చేతకాదా, ఏది ఏమైనా దళితులు అమాయకులు వారిని ధర్నాకు కొట్లాటలకు పంపించి రాక్షస ఆనందం పొందాలను కుంటున్నాడు అని అన్నారు. దళితులారా ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ మాటలను మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతి నిధుల మాటలను నమ్మి కేసుల పాలు కాకండి ఎప్పటికైనా దళిత బంధు రెండో విడత నిధులను విడుదలచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ యెడల కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు అందరం కలిసి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ను జిల్లా మంత్రి పొన్నం



ప్రభాకర్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను కలిసి వినతి పత్రాలు ఇచ్చుకుంటూ దళిత బంద్ రావడానికి మా వంతు సహకారం అందిస్తామని అప్పటివరకు ఓపిక పట్టి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల మాటలు నమ్మకండి అని దళితుల బాధలు తెలిసిన వాడిలా మీలో ఒకడిగా కాంగ్రెస్ పార్టీ తరపున దళిత నాయకులం అని విజ్ఞప్తి చేశారు.

# నేడు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

## - నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** మంథని నియోజకవర్గంలోని మంథని, రామగిరి మండలాలలో తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పర్యటించనున్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి విషయంలో తనదైన శైలిలో దూసుకు వెళ్తున్నారు. రామగిరి మండలంలో రేపు ఉదయం 11-00 గంటలకు - 20 లక్షల తో నిర్మించబోతున్న బుధవారం పేట (రామయ్యపల్లి) హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన చేయనున్నారు.అలాగే మంథని మండలంలో రేపు మధ్యాహ్నం 12-00 గంటలకు - సీ ఆర్ ఆర్ 7 కోట్ల నిధులతో నిర్మించబోతున్న రోడ్డు ఖానాపూర్ నుండి ఏల్ మడుగు డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రేపు మధ్యాహ్నం 2-00 గంటలకు - 20 లక్షల తో నిర్మించబోతున్న నాగారం హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన చేయనున్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం మంథనిలోని అన్ని అంగన్వాడి సంబంధించిన పిల్లలకు నూతన దుస్తులు ఫర్నిచర్ పంపిణీ చేయనున్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన హనుమాండ్ల వెంకట్ రెడ్డి (రిటైర్డ్ టీచర్) శనివారం రాత్రి మరణించగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మృతుడు వెంకట్ రెడ్డి వేలాదిమందికి విద్యను అందించాడని, అనేకమందిని ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు కృషి చేశాడని అన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఇట్టే సోమిరెడ్డి,బిజ్జల వరప్రసాద్, ప్రతి కంఠం దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఉచితాలకు తలొగ్గక బిజెపి కూటమికే పట్టం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 24:-** మహారాష్ట్రలో మరోసారి బిజెపి కూటమికే అధికారాన్ని అందించి బూటకపు ఉచితాలకు తలొగ్గక కనబడుతున్న అభివృద్ధికే పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు మంథని పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి విజయోత్సవ కార్యక్రమం లో భారీగా పటాకులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ లీడర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ విజయం ఉచితలతో మోసం చేసే అసత్య ప్రచారకులకు పెద్ద చెంపపెట్టు లాంటిదని ఈ దేశంలో నిజాయితీగా హిందూ ధర్మం పరిరక్షణకు దేశాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న బిజెపి కూటమిని మరోసారి ఆదరించిన విధానం భారతదేశంలోని మిగతా రాష్ట్రాల ప్రజలకు మంచి సందేశమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షులు దాసరి శ్రావణ్, సీనియర్ నాయకులు మల్లికార్జున, లక్ష్మణ్, రేపాక శంకర్, సువర్ణ మురళీకృష్ణ, ప్రభాకర్, కార్యకర్తలు సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.

## రేపు బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

### కెసిఆర్ దీక్షా దివస్‌ను విజయవంతం చేసేందుకు సన్నాహం

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రేపు బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా కార్యాలయం లో బిఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జరుగుతుందని టిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సమావేశం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




హాజరవుతున్నారని, వారితో పాటు పెద్దపల్లి నియోజవర్గం ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి ,మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకర్ హాజరవుతున్నారన్నారు. కావున బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా లోని గ్రామాల మరియు డివిజన్ల ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు ఈ సమావేశంలో పాల్గొనాలని చందర్ కోరారు. నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజని, 29 న జరిగే దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని చందర్ పిలుపునిచ్చారు. ఆరోజు స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమని, ఆనాడు కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ తెచ్చుడో అని తెగువ కనబరిచిన నాయకుడికి 3 కోట్ల మంది ప్రజలు ముక్త కంఠంతో అండగా నిలబడ్డారోజని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి...కులాలకు మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్ అని ఆయన కొనియాడారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రం అయ్యిందని, మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని, అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయని ఆయన ప్రకటనలో తెలిపారు. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ప్రతి పౌరుని మీద ఉన్నదని, కాంగ్రెస్ కు అధికారం ఇస్తే తెలంగాణ మళ్లీ అదే అంధకారమనే పరిస్థితి వచ్చిందన్నారు. ఒక్క వర్గం కాదు...సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారన్నారు. అందుకే దీక్షా దివస్ నుంచి స్ఫూర్తి పొంది...కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవటానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ తరుచూ చెప్పేవాడని, ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ గారి నాయకత్వాన్ని, ఆ నాటి పాలనను కోరుకుంటున్నారన్నారు. దాని కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన సందర్భం అని ఆయన గుర్తు చేశారు. నవంబర్ 29 న బిఆర్ఎస్ కార్యాలయాల్లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. తెలంగాణ పై కేసీఆర్ ఏ విధంగా చెరగని ముద్ర వేశారో మళ్లీ గుర్తు చేసుకుంటూ...రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతామని చందర్ తెలిపారు. 29 నవంబర్ రోజు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కదిలి రావాలని పార్టీ నేతలకు పిలుపు ఇవ్వడం కోసం ఈసమావేశం ఏర్పాటు చేశామన్నారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దుర్మార్గ కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో సకాలంలో అందరు హాజరై సమావేశం ని విజయవంతం చేయాలని కోరు కంటి చందర్ తన ప్రకటనలో పిలుపునిచ్చారు

# నెలకు రూ.1000తోనే రూ. 8లక్షలు సంపాదించే అవకాశం.. పైగా పూర్తిగా పన్ను రహితం..

మీరు ఏదైనా మంచి పథకంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటన్నారా? అది మీరు వెచ్చించే ప్రతి రూపాయి తిరిగి అధిక మొత్తంలో రాబడి రావాలని కోరుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. ఈ పథకంలో పెట్టుబడికి గ్యారంటీ వడ్డీతో రాబడిని అందించే బెస్ట్ స్కీమ్ ను మీకు అందిస్తున్నాం. దీనిలో కచ్చితమైన రాబడి అందుతుంది. పైగా ప్రభుత్వ భరోసా కూడా ఉంటుంది. అదే పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. ఆ పథకం పేరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఇది ప్రభుత్వం హామీనిచ్చే పథకం. ఇందులో దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుతాయి. ఎక్కువ కాలం పెట్టుబడులు చేయాల్సి ఉంటుంది. దీనిలో నెలకు మీరు రూ. 1000 పెట్టుబడి పెడుతూ ఉంటే మెచ్యూరిటీ సమయానికి రూ. 8లక్షల కంటే ఎక్కువ సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. 15ఏళ్లకు మెచ్యూరిటీ.. పథకం 15 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. మీరు దీని నుంచి మరింత ప్రయోజనం పొందాలనుకుంటే, మీ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. పీపీఎఫ్‌లో ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం దానిపై 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. ఈఈఈ కేటగిరీకి




చెందిన ఈ పథకంలో, వడ్డీని కూడా మూడు మార్గాల్లో ఆదా చేసుకోవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. మీరు ఈ పథకంలో నెలకు కేవలం రూ. 1,000 పెట్టుబడి పెడితే, మీరు కొన్ని సంవత్సరాలలో రూ. 8 లక్షల కంటే ఎక్కువ జోడించవచ్చు. 8 లక్షలకు పైగా ఎలా.. ఈ పథకంలో ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, ఏడాదికి రూ.12,000 ఇన్వెస్ట్ చేస్తారు. స్కీమ్ 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. అయితే మీరు దీన్ని ఒక్కొక్కటి 5 సంవత్సరాల బ్లాక్‌లలో రెండుసార్లు పొడిగించాలి. 25 సంవత్సరాల పాటు నిరంతరంగా పెట్టుబడిని కొనసాగించాలి. 25 ఏళ్ల పాటు ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.3,00,000 ఇన్వెస్ట్ చేస్తారు. కానీ 7.1 శాతం వడ్డీ ప్రకారం, మీరు వడ్డీ నుంచి రూ. 5,24,641 మాత్రమే తీసుకుంటారు. మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 8,24,641 అవుతుంది. మూడు మార్గాల్లో పన్ను ఆదా.. పీపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీ పథకం, కాబట్టి మీరు ఈ పథకంలో 3 రకాలుగా పన్ను మినహాయింపు పొందుతారు. ఈఈఈ అంటే మినహాయింపు మినహాయింపు మినహాయింపు. ఈ కేటగిరీలోకి వచ్చే పథకాలలో, ఏటా డిపాజిట్ చేసిన మొత్తంపై పన్ను ఉండదు, ఇది కాకుండా, పథకంలో ప్రతి సంవత్సరం సంపాదించిన వడ్డీకి పన్ను విధించరు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం కూడా పన్ను రహితం అంటే పెట్టుబడి, వడ్డీ, రాబడి మూడింటిలోనూ పన్ను ఆదా అవుతుంది. పొడిగింపు నియయం ఇలా.. పీపీఎఫ్ ఖాతా పొడిగింపు 5 సంవత్సరాల బ్లాక్‌లలో జరుగుతుంది. పీపీఎఫ్ పొడిగింపు విషయంలో, పెట్టుబడిదారుడికి రెండు రకాల ఎంపికలు ఉన్నాయి. మొదటిది, కంట్రీబ్యూషన్ కడుతూనే ఖాతా పొడిగింపు. రెండవది, పెట్టుబడి లేకుండా ఖాతా పొడిగింపు. మీరు కంట్రీబ్యూషన్ కడుతూనే పొడిగింపు పొందాలనుకుంటే మీరు ఖాతా ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు దరఖాస్తును సమర్పించాలి. మెచ్యూరిటీ తేదీ నుంచి 1 సంవత్సరం పూర్తికాకముందే మీరు ఈ దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

# కొత్త స్విఫ్ట్‌కు మార్కెట్లో తీవ్ర పోటీ.. ఆ మూడింటిలో ఏది బెస్ట్..

మారుతి సుజుకీ నుంచి 2024 మోడల్ స్విఫ్ట్ మన దేశంలో లాంచ్ అయ్యింది. ఇది ఇక్కడ లాంచ్ అయిన నాలుగో జనరేషన్ స్విఫ్ట్. మొదటి తరం 2005లో, రెండవ తరం 2011లో, మూడవ తరం 2018లో ప్రారంభమైంది. ఇప్పుడు నాల్గో తరం స్విఫ్ట్ భారతీయ మార్కెట్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కారు హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, సిట్రోయిన్ సీ3, బాలెనో వంటి దాని కార్లతో బ్రాండ్లతో పోటీ పడనుంది. ఈ నేపథ్యంలో అసలు కొత్త వేరియంట్ స్విఫ్ట్ పూర్తి వివరాలతో పాటు మార్కెట్లో ఇతర పోటీదారులతో పోల్చితే దీని పరిస్థి ఏమిటి? ధర, స్పెసిఫికేషన్లు, ఫీచర్ల వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మారుతి సుజుకీ స్విఫ్ట్ ధర.. 2024 మారుతీ సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 నుంచి 9.64 లక్షల ఎక్స్-షోరూమ్ ధరల శ్రేణిలో ఉంటుంది. స్విఫ్ట్ దాని ధరలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తోంది. ప్రస్తుం ఇదే బ్రాండ్ అయితన బాలెనో రేంజ్‌లో దీని ధర ఉంది. బాలెనో ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.66 నుంచి 9.88 లక్షల వరకు ఉంది. బాలెనో పరిమాణంలో చాలా పెద్దది, స్విఫ్ట్ తో పోల్చితే ఎక్కువ ప్రీమియం లుక్ లో కనిపిస్తుంది. 2024 మారుతి సుజుకి స్విఫ్ట్.. 2024 స్విఫ్ట్ 3860 ఎంఎం పొడవు, 1735 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 265 ఎల్ బూట్ స్పేస్, 245ఎంఎ వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 80.46 బీహెచ్పీ, 111.7 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే కొత్త 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఇది ఎంటీ వెర్షన్ కు 24.8 కేఎంపీఎల్, ఏఎంటీ వెర్షన్ కు 25.75 కేఎంపీఎల్ మైలేజీని అందిస్తుంది. భద్రత పరంగా ఇది 6-ఎయిర్ బ్యాగ్ లను కలిగి ఉంటుంది. అలాగే స్టాండర్డ్, ఈఎస్సీ, హిల్ హెల్డ్ అసిస్ట్, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక వైపు పార్కింగ్ సెన్సార్లు, పార్కింగ్ కెమెరా, ఐసో ఫిక్స్ పాయింట్లతో అమర్చబడి ఉంటుంది. దీని ఫీచర్ లిప్స్ ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ స్టాండర్డ్, 6-స్పీకర్ ఆర్కమిస్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ అసిస్టెంట్, 9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఛార్జర్, స్పస్ పార్క్/స్టాప్ బటన్, క్రూయిజ్ కంట్రోల్ రియర్ వైపర్ అండ్ వాషర్, ఆటో హెడ్ ల్యాంప్లు, యూఎస్బీ ఏబీసీ బోర్డు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ను రూ. 5.92 నుంచి రూ. 8.66 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో అందిస్తుంది. ఇది 3815 ఎంఎం వెడల్పు, 1680 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 260 ఎల్ బూట్ స్పేస్, 2450 ఎంఎం వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 81.86 బీహెచ్పీ, 113.8 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ తో అందించబడుతుంది. ఆఫర్లో ఉన్న ట్రాన్స్ మిషన్ ఎంపికలలో 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ఉన్నాయి. ఈ కారు పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో అందుతుంది. భద్రత పరంగా హ్యుందాయ్ గ్రాండ్ 110 నియోస్ 6-ఎయిర్ బ్యాగ్ లతో వస్తుంది. స్టాండర్డ్, ఈఎస్సీ, వీఎస్ఎం, హెచ్ఏసీ, ఏబీఎస్ తో కూడిన ఈ8డీ, టీపీఎంఎస్, ఐసోఫిక్స్ పాయింట్లు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఫాలో మీ హెరీమ్ హెడ్ ల్యాంప్, 3- పాయింట్ సీట్ బెల్ట్ ను కలిగి ఉంటుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, షార్ఫోన్ యాంటెన్నా.. 3.5 అంగుళాల ఎంఐడీ, 8 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, యపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్




రికగ్నిషన్, యూఎస్బీ పోర్టు, వైర్ లెస్ ఛార్జర్, పుష్ స్టార్ట్/ఫ్లాప్ బటన్, ఈపీఎస్, ఆటోమేటిక్ హెర్ల్యాంప్లు, వెనుక వైపర్, వాషర్ వంటివి ఉన్నాయి. సిట్రోయెన్ సీ3.. మరోవైపు సిట్రోయెన్ సీ3 హ్యాచ్ బ్యాక్ రూ. 6.16 నుంచి 9.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో లభిస్తుంది. దీని పొడవు 3981 ఎంఎం, వెడల్పు 1733 ఎంఎం, ఎత్తు 1586 ఎంఎం, 315 ఎల్ బూట్ స్పేస్, వీల్ బేస్ వీల్బేస్ 2540 ఎంఎం ఉంటుంది. దీనికి 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. సిట్రోయిన్ సీ3 రెండు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 80.87 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ 108.50 బీహెచ్పీ, 190ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీతో.. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ ఎంటో వస్తుంది. ఈ రెండు ఇంజిన్ ఎంపికలు 5-స్పీడ్ ఎంటీతో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండూ మోడళ్లు 19.3 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయి. భద్రత పరంగా డ్యూయల్-ఎయిర్ బ్యాగ్ లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఈఎస్పీ, హిల్ హెరీల్డ్, టీపీఎంఎస్, కలిగి ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఎల్ఈడీ డీఆర్ ఎల్, ఫ్రంట్ అండ్ రియర్ స్కిడ్ ప్లేట్లు, 10.24-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటివి ఉంటాయి. ఏది బెస్ట్? అన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, సిట్రోయన్ సీ3 పరిమాణం, బూట్ స్పేస్ పరంగా ఈ మూడింటిలో అతిపెద్దది. ఇది అధిక గ్రౌండ్ క్లియరెన్స్ను కూడా అందిస్తుంది. సీ3 బహుళ ఇంజిన్ ఎంపికలను కూడా అందిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. అయితే ఇది దాని పోటీదారుల వలె ప్రామాణికంగా 6 ఎయిర్ బ్యాగ్ లను కలిగి లేదు. అయితే ఇది ఫీచర్ల పరంగా ఇతర పోటీ దారులతో సమానంగా ఉంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మార్కెట్లో 4- సిలిండర్ పెట్రోల్ ఇంజన్ కోసం వెతుకుతున్న వారికి ఇది బెస్ట్. అయితే స్విఫ్ట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది ఎంటీ, ఏఎంటీ రెండు వెర్షన్లలో కూడా చాలా సమర్థవంతంగా పని చేస్తుంది కాబట్టి మీరు పవర్, ఎకానమీ మిశ్రమం కోసం చూస్తున్నట్లయితే, 2024 స్విఫ్ట్ బెస్ట్ ఆప్షన్.

# బడ్జెట్ కార్ల రంగంలో విప్లవం.. భారత్‌లో నయా కారు రిలీజ్ చేస్తున్న టాటా



టాటా మోటార్స్ భారతీయ మార్కెట్లో ఆల్ట్రోజ్ రేసర్‌ను విడుదల చేయడానికి వేదికను సిద్ధం చేస్తోంది. అయితే ఈ వార్తను ఆ కంపెనీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన లీకైన చిత్రం ప్రకారం భారతీయ వాహన తయారీదారు జూన్ ప్రారంభంలో కొత్త కారును విడుదల చేయనున్నారని తెలుస్తుంది. ఈ కారు ఇండియన్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆల్ట్రోజ్ హ్యాచ్‌బ్యాక్‌కు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ అని గమనించాలి. బ్రాండ్ ఈ కారును రెండుసార్లు ప్రదర్శించింది. ఆటో ఎక్స్పో 2023లో ఒకసారి, ఈ సంవత్సరం భారత్ మొబిలిటీ షోలో కూడా ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో టాటా ఆల్ట్రోచ్ న్యూ వేరియంట్ గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా ఆల్ట్రోజ్ రేసర్ డ్యూయల్-టోన్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఈ కారు బోనెట్, కారు పైకప్పు మధ్యలో రెండు చారలు ఉంటాయి. దాని ప్రత్యేక గుర్తింపులో భాగంగా కారు గ్రిల్, కొత్త అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్తో ఫెండర్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ కారు లెథరెట్ అప్హోలరీని పొందుతుంది. ఇది డ్యాష్ బోర్డ్లో కాంట్రాస్ట్ స్టిచింగ్, కలర్ యాక్సెంట్ ద్వారా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అంశాలన్నీ కారుకు సంబంధించిన స్పోర్టీ అనుభూతిని జోడించడానికి ఉపయోగించబడ్డాయి. సాంకేతికత వైపు హ్యాచ్బ్యాక్లో 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్ప్లే, ఈఎస్సీ ప్రామాణిక ఫీచర్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తుంది. 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్-అసిస్టెడ్ సన్రూఫ్ ఉంటాయి. ఈ కారులో ఆరు ఎయిర్ బ్యాగ్లు ఉంటాయి. భవిష్యత్ లో బ్రాండ్ ఈ ఫీచర్లను సాధారణ వేరియంట్లకు ఫార్వార్డ్ చేసే అవకాశం ఉంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్లో 1.2 లీటర్ మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని బ్రాండ్ నెక్సాన్లో ఉపయోగిస్తుంది. ఈ పవర్ యూనిట్ దాని పనితీరులో గరిష్టంగా 120 హెచ్‌పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇండియన్ మార్కెట్లో విక్రయించే ఆల్ట్రోజ్ ఐటర్బో కంటే 10 హెచ్‌పీ, 30 ఎన్ఎమ్ ఎక్కువ. ఈ కారుకు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ చక్రాలకు శక్తిని బదిలీ చేయడానికి 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తుంది.

# బంగారం కొనే వారికి అలెర్ట్.. ఆ పథకాల్లో పెట్టుబడితో బంగారం కంటే మరిన్ని లాభాలు



భారతదేశంలో బంగారం కొనుగోలు అనేది తారాస్థాయిలో ఉంది. ముఖ్యంగా భారతదేశంలో బంగారంలో పెట్టుబడి అనేది కేవలం మహిళలు ధరించేలా నగల రూపంలోనే చేస్తారు. పెట్టుబడి అంశంలో చాలా మంది పెట్టుబడికి దూరంగా ఉంటారు. ఇప్పటికే అక్షయ తృతీయ వెళ్లి ఐదు రోజులైనా బంగారం షాపుల దగ్గర సందడి కనిపిస్తుంది. అయితే పెట్టుబడి అంశానికి వచ్చేసరికి బంగారం కంటే అధిక రాబడినిచ్చే చాలా పథకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్నమెంట్ గోల్డ్ కొనేవారు తరుగు, మజూరీ విషయంలో చాలా నష్టపోతున్నారు. కాబట్టి బంగారంపై పెట్టుబడి పెట్టే వారికి అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి వివరాలను తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం విపరీతమైన పెరుగుదలతో పాటు రూపాంతరాన్ని చూసింది. ఇప్పుడు దాని సృష్టి, భద్రత తప్ప మరేమీ కోరుకోని వారు చాలా లాభదాయకమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల్లో మూలధనం లేదా విలువ పెరుగుదల కచ్చితంగా ముఖ్యమైంది. ప్రాపర్టీ డెవలప్‌మెంట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు సహజంగా జరిగే కారణంగా ఆస్తి విలువల ప్రశంస దాదాపు ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. పెట్టుబడిదారులు పెట్టుబడిపై సానుకూల రాబడిని ఆశించవచ్చు. అద్దె ఆస్తిలో పెట్టుబడి నిస్సందేహంగా ఒక సాధారణ ఆదాయ వనరు కోరుకునే వ్యక్తుల కోసం అద్దె ఆస్తి పెట్టుబడి అత్యంత లాభదాయకమైన అంశం. అయినప్పటికీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది సరైన నిర్ణయం అయితే మాత్రమే అవుతుంది. మీరు స్థలం, ఆస్తి ధరలు, డెవలపర్ విశ్వసనీయత, దీర్ఘకాలిక రాబడి సంభావ్యత వంటి అన్ని శ్రద్ధలను పూర్తి చేశారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి భారతదేశంలో పెట్టుబడిదారులకు బంగారం చాలా ఇష్టమైంది. ఇది డైవర్సిఫికేషన్ అవసరమని సూచిస్తుంది. అంతేకాకుండా రిస్క్ అంశాలను తెలుసుకోవడం, పరిగణనలోకి తీసుకోవడం తగిన పెట్టుబడి ఎంపికలు ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ ప్రత్యామ్నాయంగా మీరు మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలనుకోవచ్చు. ఇది మీ కోసం మీ పెట్టుబడులను నిర్వహించే, మీకు అవసరమైన వైవిధ్యతను అందించే నిపుణుల నైపుణ్యాన్ని పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. విభిన్న మ్యూచువల్ ఫండ్ పథకాలతో మదుపరులు వీటిని ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్, ఆశించిన రాబడి రేటుకు అనుగుణంగా సరిపోతాయి. ఫిక్స్డ్ డిపాజిట్లు మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వారు బాండ్లు, ఫిక్స్డ్ డిపాజిట్లు వంటి రుణ సాధనాలలో అధిక స్థిర రాబడిని ఇష్టపడతారు. ఈక్విటీ పెట్టుబడుల కంటే తక్కువ రిస్క్ స్థాయిలు ఉంటాయి.

# వ్యాపారం

### కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?

## ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్




కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌లు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

# పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..



అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.

# చందన



## పాదాలలో.. ఇలాంటి సమస్యలున్నాయా? అయితే ఇలా చేయండి!

మారుతున్న వేడి వాతావరణం కారణంగా చర్మ సమస్యలు రావచ్చు. పాదాల విషయానికొస్తే.. దుమ్ము, దూళితో పాదాలు నలుపెక్కే అవకాశం ఉంది. చెమటతో మరింత మందంగా చీలికలేర్పడవచ్చు. కనుక మృదువైన పాదాల సంరక్షణకై ఈ చిన్న చిట్కాలు ఏంటో చూద్దాం. ఇలా చేయండి.. చేతులు, పాదాలపై నల్లటి మచ్చలుంటే వాడేసిన నిమ్మతొక్కతో రుద్దితే పోతాయి. సమ్మర్‌లో బయటకు వెళ్ళేటప్పుడు పాదాలకు సాక్స్ వేసుకుంటే పగుళ్ళు రాకుండా ఉంటాయి. రాత్రి పడుకునే ముందు పాదాలను శుభ్రంగా కడిగి ఆరిన తర్వాత మసాజ్ క్రీమ్ లేదా ఆయిల్‌తో ఐదు నిమిషాల పాటు మర్దన చేయాలి. పదిహేను రోజులకు ఒకసారి పెడిక్యూర్ చేసుకోవాలి. స్నానం పూర్తయిన తర్వాత పమిస్ స్టోన్‌తో పాదాలను మెల్లగా రుద్దాలి. ఇలా చేస్తే మృతకణాలు తొలగిపోయి పాదాలు నునుపుగా ఉంటాయి.

## పాలలో తామరవిత్తనాలు కలుపుకొని తాగితే ఇన్ని ప్రయోజనాలుంటాయా..?

తామరపువ్వును పూజలో వాడుతాము. కానీ తామర పువ్వును ఆహారంగా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద పండితులతో పాటు వైద్యులు కూడా సూచిస్తున్నారు. భారతదేశంలో 7వేల సంవత్సరాల నుంచి ఈ తామరపువ్వును వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఇక చైనా ప్రభుత్వం, తామరపువ్వుకు ఆహారంగా, ఓషదంగా గుర్తింపునిచ్చి మార్కెట్లలో అమ్మడానికి అనుమతిస్తోంది. హిందూ దేవీ లక్ష్మీదేవి నివసించేది తామర పువ్వులోనే. బురదనీటిలో తామరపువ్వు పెరిగినా ఎన్నో ఓషధ గుణాలు వాటి విత్తనాల్లో ఉన్నాయ్. రాత్రి పడుకునే సమయంలో పాలల్లో తామరపువ్వు విత్తనాలు వేసి కలుపుకొని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. దీని వల్ల అనేక లాభాలున్నాయ్. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. 2011లో జరిగిన పరిశోధనల ప్రకారం ఇది రుజువైనట్లు ఆధారాలు చూపించారు. తామర విత్తనాల్లో ఉండే పాలిఫెనాల్స్‌కు ఈ గుణం ఉన్నట్లు కొనుగ్గొన్నారు. డిప్రెషన్ ఇప్పుడున్న ఆరోగ్యసమస్యల్లో డిప్రెషన్ కేసులు ఎక్కువగా ఉన్నాయ్. తామర విత్తనాల్లో డిప్రెషన్‌ను తగ్గించే సాపొనిన్స్, ఫ్లావనాయిడ్లు ఉన్నాయంటున్నారు. ఇందులో నిద్రను సరిగ్గా బ్యాలెన్స్ చేసే ఆల్కలాయిడ్లు కూడా ఉన్నట్లు తేలింది. పెయిన్ కిల్లర్ తామర విత్తనాల్లో ఉండే ఫ్లావనాయిడ్లు పెయిన్ కిల్లర్‌గా కూడా పనిచేస్తాయటి. ఈ విషయాన్ని 2009లో జరిపిన పరిశోధనలో కనుగ్గొన్నారు. వేసవిలో మైగ్రేన్ తలనొప్పి ఎందుకు పెరుగుతుంది, లక్షణాలు, ఉపశమనం ఎలా పొందాలో తెలుసుకోండి గుండె వ్యాధులు యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉండడంతో శరీరంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియాతో సమర్ధవంతంగా పోరాడుతుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం బారినపడకుండా చేసే శక్తి తామర విత్తనాలకు ఉందని చెబుతున్నారు. రోగనిరోధక శక్తి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. పాలల్లో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, తామర విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కలిస్తే ఇక రోగనిరోధకశక్తి బలంగా ఉంటదనడంలో అనుమానం లేదు. ఫైబర్ తామర విత్తనాల్లో జీర్ణక్రియకు అవసరమైన ఫైబర్ ఉంటుంది. పాలల్లో కలిపి తీసుకుంటే మలబద్దకం, యాసిడిటీ లాంటి సమస్యలు దూరమౌతాయ్. పాలల్లో క్యాల్షియం ఉంటుందన్న విషయం తెలిసిందే. తామర విత్తనాలలో కూడా క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇక రెండూ కలిపి తీసుకుంటే యముకలకు సంబంధించి ఎటువంటి అనారోగ్య సమస్య తలెత్తదని అంటున్నారు. కార్బోహైడ్రేట్లు తామర విత్తనాల్లో కార్బొహైడ్రేట్లు మెండుగా ఉంటాయ్. విలువైన పోషకాలతో పాటు ఇవి కూడా ఉండడంతో పాలల్లో కలిపి తీసుకుంటే అప్పటికప్పుడే శరీరం అలసట నుంచి దూరమై యాక్టివ్ అవుతుంది. ముందు జాత్రత్తలు తామరపువ్వు విత్తనాలను పాలల్లో కలిపి తీసుకునే ముందు వైద్యులను ఒకసారి సంప్రదించాల్సిన అవసరం ఉంది. విత్తనాలకు వేడి ఎక్కువగా పుట్టించే లక్షణం ఉండడం వల్ల గుండె సంబంధిత రోగులు, గర్భిణులు, పిల్లలు వైద్యుల సలహా తీసుకున్న తరువాత వీటిని తినాలి.



# తను ఒక 'రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్'..

బాధ పడి ఆ బాధను కాలగమనంలో మరచిపోయేవారు కొందరు. బాధ పడి ఆ బాధలో నుంచి కొత్త అడుగు వేసేవారు కొందరు. కలైయారసి రెండో కోవకు చెందిన మహిళ. నేతకార్మికుల బంగారు కాలాన్ని కళ్లతో చూసిన కలైయారసి అవే కళ్లతో వారి కష్టాలను చూసింది. ఆ బాధలో నుంచి 'రాటై' స్టార్టప్‌కు స్వీకారం చుట్టింది. సంప్రదాయ నేతకళకు డిఐవై(డూ ఇట్ యువర్ సెల్ఫ్) కిట్స్ ద్వారా కొత్త వెలుగు తెస్తోంది తమిళనాడుకు చెందిన కలైయారసి రామచంద్రన్. పిల్లలు, పెద్దలు ఉపయోగించేలా ఈ కిట్‌ను డిజైన్ చేశారు. సంప్రదాయ కళకు విస్తృతప్రాచుర్యం కల్పిస్తున్న కలైయారసి గురించి... కొన్ని సంవత్సరాల క్రితం.. 'చదువుకోవాలని ఉంది' అని తన మనసులోని మాటను భర్తకు చెప్పింది కలైయారసి. పెళ్లికి ముందు పై చదువులు చదువుకోడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుగోడలుగా నిలిచాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు తల్లిదండ్రులు ససేమిరా అన్నారు. కలైయారసి మనసులో మాట విన్న భర్త 'తప్పకుండా' అని ప్రోత్సహించాడు. అలా కలైయారసి ఎంసీఎ పూర్తి చేసింది. ఆ తరువాత ఒక ఐటీ కంపెనీలో డెవలపర్‌గా పని చేసింది. ఈరోడ్(తమిళనాడు) జిల్లాలోని సాలంగపాలయం గ్రామానికి చెందిన కలైయారసి నేతకార్మికుల కుటుంబం నుంచి వచ్చింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసినా నేతకళపై ఆమెకు ఉన్న ప్రత్యేకాభిమానం మాత్రం దూరం కాలేదు. సెలవుల్లో సొంత ఊరుకు వచ్చిన కలైయారసి అక్కడ నేతకార్మికుల కష్టాలను ప్రత్యక్షంగా చూసింది. ఊళ్లో చేనేత మగ్గాల సంఖ్య 7,500 నుంచి 2,500కు పడిపోయింది. కష్టాలలో ఉన్న నేతకార్మికులకు ఆసరాగా నిలవడానికి తన వంతుగా ఏదైనా చేయాలనుకుంది కలైయారసి. నేతకళ గురించి మరిన్ని వివరాలు తెలుసుకొని 'రాటై



హ్యాండ్లూమ్' పేరుతో స్వగ్రామంలో ఎకో%-%ఫ్రెండ్లీ హ్యాండ్లూమ్ స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది. పర్యావరణహిత కోణంలో ఆలోచించి ఆర్గానిక్ క్లాత్ వీవింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. 'నేతపని ద్వారా ఉపాధి పొంది సంతోషంగా ఉన్న కార్మికుల ఆర్థికపరిస్థితి ఆ తరువాత దిగజారిపోయింది. చాలామంది ఉపాధి వెదుక్కుంటూ పట్టణాల బాట పట్టారు. డబుల్ షిఫ్టులలో పనిచేసేవాళ్లు. కొందరు వాచ్‌మెన్‌గా పని చేశారు. తల్లిదండ్రులు ఊళ్లో లేకపోవడంతో పిల్లల చదువు గాడి తప్పింది. తమిళనాడులో ఎన్నో గ్రామాలకు వెళ్లి నేతకార్మికులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నాను. ఈ పరిస్థితి నాకు బాధాకరంగా అనిపించింది' అంటున్న కలైయారసి తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి నేతకళను స్వయంగా నేర్చుకుంది. సహజరంగులతో పాటు అరటి పీచు, జనపనార, ఇతర పదార్థాలతో తయారుచేసిన సేంద్రియ నూలును 'రాటై' ఉపయోగిస్తోంది. ప్రస్తుతం 28 కుటుంబాల వరకు 'రాటై హ్యాండ్లూమ్' కోసం పనిచేస్తున్నాయి. సంప్రదాయ చేనేత వస్త్రాలకు ఊతం ఇచ్చేందుకు పోర్టబుల్ డిఐవై హ్యాండ్లూమ్ కిట్‌ల ఆలోచనకు శ్రీకారం చుట్టింది కలైయారసి. ఎక్కడికంటే అక్కడికి చేతితో తీసుకెళ్లగలిగే ఈ మగ్గాలకు యూజర్ మాన్యువల్, క్యూ ఆర్ కోడ్ ఉంటుంది. దీని ద్వారా యూట్యూబ్ వీడియోల సహాయంతో పరికరాన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవచ్చు. తమిళనాడులోని ఎన్నో స్కూల్స్‌లో పిల్లల దగ్గర పోర్టబుల్ లూమ్స్ కనిపిస్తున్నాయి. స్కూల్స్‌లో వీవింగ్ క్లబ్స్ ఏర్పాటు కావడం మరో విశేషం. మూడు ఆప్షన్‌లలో, మూడు స్థాయిల్లో అందుబాటులో ఉన్న వీటిని పెద్దలు, పిల్లలు ఉపయోగించవచ్చు. 'రాటై' స్టార్టప్ 'రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్ గెలుచుకుంది. టాన్‌సీడ్ (తమిళనాడు స్టార్టప్ అండ్ ఇనోవేషన్ మిషన్) ద్వారా పది లక్షల గ్రాంట్ వచ్చింది. 'నేతకార్మికులకు ఉపాధి కల్పించడమే కాదు ఈ తరానికి ఆ కళపై ఆసక్తి కలిగేలా, నేర్చుకునేలా చేయాలనేది నా లక్ష్యం' అంటుంది కలైయారసి. పిల్లల కోసం వర్క్‌షాప్.. 'రాటై' ద్వారా నేత కార్మికులకు అండగా నిలిస్తూనే మరో వైపు నేతకళపై పిల్లలకు అవగాహన, ఆసక్తి కలిగించడానికి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తోంది కలైయారసి. పెద్దలకు 'నేతపని'ని స్ట్రెస్%-%బస్టింగ్ ఎక్సర్‌సైజ్‌గా పరిచయం చేస్తోంది. 'వీలైనన్ని ఎక్కువ స్కూల్స్‌కు వెళ్లి పిల్లలకు నేతకళ గురించి చె?ప్పలనుకుంటున్నాను. ఒక ఆర్ట్‌గా మన విద్యావిధానంలో నేతకళ భాగం కావాలని ఆశిస్తున్నాను' అంటుంది కలైయారసి.

# ఏంటి? వైరల్ ఫీవరా! ఇలా జాగ్రత్త పడండి..



3, 4 రోజులకి పైబడి జ్వరంగా ఉండటం, వాంతులు, విరేచణాలు కావటం, చలిగా ఉండటం ఇవన్నీ మలేరియా వ్యాధికి కారకాలవచ్చు. మలేరియా సోకితే చాలా ప్రాణంతకంగా భావించే గత రోజుల్లో.. ప్రస్తుతం వాటికి తగిన మాత్రలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎన్నో ఉన్నాయి. ఒకప్పుడు ప్రతి జ్వర పీడితుడిని పరీక్షించి, మలేరియా వ్యాధిగా గుర్తించి నిర్ధారణ పరీక్షల నిమిత్తం జాగ్రత్తలు చెప్పేవారు. కానీ ఇప్పుడు ఇలాంటి విషపూరిత జ్వరాల నుంచి, పీడిత వ?ృధుల నుంచి ముందుగానే నివారిత వ్యాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఇస్తున?్నరు. వ్యాధి సోకాక ఇబ్బంది పడటం కన్నా, ముందుగానే వ్యాధి నివారణకు, కారకాలైన దోమలను నివారించుటలో ప్రతీ ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైనది. నేడు 'ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.. 'చార్లెస్ అల్ఫోన్సో లావెరన్' 1880లో మనుషుల్లో మలేరియా వ్యాధికారక క్రిమిని కనుగొన్నారు. ఇది 'ప్లాస్మోడియం' జాతికి చెందిన పరాన్నజీవిగా గుర్తించారు. ఇవి 5 రకాలు. అవి.. ప్లాస్మోడియం నాలెస్సి, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం ఫాల్సిపారమ్, ప్లాస్మోడియం మలేరియే, ప్లాస్మోడియం ఓవేల్. ఈ పరాన్నజీవులతో మలేరియా సోకే అవకాశం ఉంది. ఈ క్రిమి మనుషుల్లో ఒకరి నుండి మరొకరికి దోమల ద్వారా వ్యాపిస్తుందని నిర్ధారించడం జరిగింది. ఈ వ్యాధిని అధికంగా అనుభవించిన ఆఫ్రికా ఖండం 2001లో "ఆఫ్రికా మలేరియా డే" ఆచరించిగా. ప్రపంచ దేశాలు ఏప్రిల్ 25ను 'వరల్డ్ మలేరియా డే'గా ఆచరిస్తూ వస్తున్నాయి. ఇలా వ్యాపిస్తుంది.. అపరిశుభ్రత వాతావరణం, చెత్తా చెదారంతో కూడిన తడి ప్రదేశాలతో వ్యాధికి అవకాశం ఆడ అనాఫిలిస్ దోమకాటుతో ఒకరి నుంచి మరొరికి వ్యాధికారక క్రిమి ప్లాస్మోడియాగా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి దోమకుట్టిన 8 నుంచి 12 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి. చిన్నపిల్లలకు, గర్భిణులకు త?్వరగా సోకడమే కాకుండా చాలా ప్రమాదకరంగా మారుతుంది.

వ్యాధి లక్షణాలు.. చలి, వణుకుతో కూడిన జ్వరం రావడం. వాంతులు విరేచణాలు కావడం. ప్లాస్మోడియా జాతికి చెందిన రెండు క్రిముల వల్ల పరసర ప్రాంతాలలో మలేరియా సోకే అవకాశం. ఇందులో వైవాక్స్ మలేరియా తక్కువగా బాధిస్తే, పాల్సిఫారమ్ మలేరియా ఎక్కువ బాధిస్తుంది. కొన్ని పరిస్థితుల్లో ప్రాణాపాయం కూడా ఉండవచ్చు. మురికి, నీటి నిలువ, రద్దీ ప్రాంతాల్లో పాల్సిఫారమ్ మలేరియా ఎక్కువగా సోకుతుంది. మైదాన, పట్టణ ప్రాంతాల్లో వైవాక్స్ మలేరియా ఎక్కువగా ప్రబలుతోంది. మలేరియా రాకుండా జాగ్రత్తలు.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం తప్పనిసరి. ఇళ్లలో, చుట్టూర పరిసర ప్రాంతాల్లో దోమల దోమలపొగగానీ, మందుగానీ చల్లించాలి. నివసిస్తున్న ప్రదేశాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూడాలి. అనాఫిలిస్ దోమలు మంచినీటి నిల్వల్లో గుడ్లు పెట్టి.. లార్వా, ప్యూపాగా పెరిగి పెద్ద దోమలుగా మారే అవకాశం.. కనుక వాటి నుంచి ముందు జాగ్రత్తలు తీసువకోవాలి. ఖాళీ కడుపుతో మలేరియా చికిత్స మాత్రలు మింగరాదు. డాక్టర్ సూచనల మేరకు వాటిని ఉపయోగించాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో సత్వర విధానాలు, చికిత్సలో సంయుక్త ఔషధ పద్దతులు, దోమల నియంత్రణకు వినియోగించే నూతన కీటక సంహారిణీలచే.. వృధిని అరికట్టవచ్చు. దీర్ఘకాలం వినియోగించగలిగిన దోమతెరలు, ఆరోగ్యసేవల అందుబాటు మొదలైన నూతన విధానాలతో మలేరియా వ్యాధి నివారణ సాధ్యపడుతుంది.


# అమెరికాలో ఐటీ జాబ్ వదిలేసి,

# రీ యూజబుల్ న్యాప్‌కిన్స్ తయారీ




'ఎంత పెద్ద చదువులు చదివినా.. ఆర్థికంగా ఎంత ఎదిగినా మనసుకు తృప్తిగా లేకపోతే అందులో సహజత్వం లోపిస్తుంది. చేసే పనుల్లో నైపుణ్యం రాదు..' అంటున్నారు హేమ. పర్యావరణహితంగా మహిళలకు ఉపయుక్తంగా ఉండే రీ యూజబుల్ క్లాత్‌తో ప్యాడ్స్, పిల్లలకు డైపర్లు తయారు చేస్తూ, గ్రామంలోని మహిళలకు ఉపాధి కల్పిస్తూ వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు. తమిళనాడు, చిత్తూరు బార్డర్‌లో ఉన్న అతిమంజరీ పేట్‌లో ఉన్న హేమ తన ఉత్పత్తులతో హైదరాబాద్‌లోని క్రాఫ్ట్ కౌన్సిల్‌లోని ప్రదర్శనశాలలో తన స్టాల్ ద్వారా పరిచయం అయ్యారు. అత్యంత నిరాడంబరంగా కనిపిస్తున్న ఆమె... అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం చేసి, స్వదేశానికి వచ్చి తనను తాను పర్యావరణ ప్రేమికగా ఎలా మలచుకున్నారో, మరికొందరి మహిళలను ఎలా భాగస్వాములను చేస్తున్నారో వివరించారు. "మా ఊరిలో పన్నెండేళ్లుగా ఉంటున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వాడకంలో ఉన్న వస్తువులకు ప్రత్యామ్నాయ, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను తయారుచేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాను. చాలా ఆలోచనలు చేశాక మహిళల రుతుక్రమ సమయంలో వాడే ప్యాడ్స్‌కు సంబంధించిన పరిష్కారం కనుక్కోవాలనుకున్నాను. అందులో భాగంగా 2020లో 'కొన్నై' పేరుతో మా ఉత్పత్తులన్నీ గ్రామంలోని మహిళలు, యువతతో కలిసి చిన్న చిన్న సమూహాలుగా ఏర్పాటు చేసి, వారితో తయారుచేస్తున్నాను. మహిళలు, చంటిపిల్లలకు ఉపయోగపడే రీ యూజబుల్ ఉత్పత్తుల తయారీకి కొంతమందిని గ్రూప్‌గా చేసి వారి ఇళ్ల నుంచే, సౌకర్యవంతమైన సమయంలో తయారుచేసిచ్చేలా ప్రణాళిక చేశాను. చదువుకునే అమ్మాయిలకు, అబ్బాయిలకు ఇది ఒక పార్ట్‌టైమ్ ఉపాధి లాగా కూడా ఉపయోగపడుతుంది. వాడకం సులువు.. మృదువుగా, మన్నికగా ఉండటమే కాకుండా వాడిన తర్వాత రెండు గంటల పాటు నీళ్లలో నానబెట్టి, ఎండలో ఆరవేయవచ్చు. తిరిగి వీటిని వాడుకోవచ్చు. వెదురు కాటన్‌ను వాటర్‌ప్రూఫ్ ఫ్యాబ్రిక్‌తో జత చేసి వీటిని తయారుచేస్తుంటాం. ఇవి సురక్షితంగానూ, అనుకూలంగానూ ఉంటాయి. తిరిగి ఉపయోగించడం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని నివారించవచ్చు. డిస్పోజబుల్ ప్యాడ్‌లలో రసాయనాల కారణంగా చర్మానికి హాని కూడా కలిగిస్తాయి. మహిళలకు రీ యూజబుల్ క్లాత్ ప్యాడ్స్ మాత్రమే కాదు పిల్లలకు డైపర్లు, మ్యాట్లు, వైప్స్.. అన్నీ ఎకో ఫ్రెండ్లీవే తయారుచేస్తున్నాం. ఇవి మృదువుగా ఉంటాయి. కాబట్టి చర్మానికి ఎలాంటి హానీ కలిగించవు. స్మాల్, మీడియమ్.. సైజులను బట్టి డిజైన్ల బట్టి ధరలు ఉన్నాయి. ఆర్డర్లను బట్టి ఒక్కొరికి రూ.5,000 వరకు ఆదాయం లభిస్తుంది. ఇందులో ఇప్పుడు పెద్దగా ఆదాయం రాకపోవచ్చు. నేను ఆదాయం, రాబడి గురించి ఆలోచించడం లేదు. మునుముందు అందరూ పర్యావరణహితంగా మారాల్సిందే. అందుకు నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. సొంత ఊరికి... మేం పన్నెండేళ్లు అమెరికాలో ఉన్నాం. నేనూ, మా వారు దేవ్ అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేశాం. మాకు ఇద్దరు పిల్లలు. ఒక దశలో మాకు అక్కడ ఉండాలనిపించలేదు. మొత్తం కుటుంబంతో సొంత ఊరికి వచ్చేశాం. ఇక్కడే ఊళ్లో ఏడెకరాల భూమి కొనుగోలు చేశాం. అందులో ఎక్కువ శాతం రాగులు పండిస్తాం. ఆ పని అంతా మా వారు చూసుకుంటారు. ఎవరికి నచ్చిన పని వాళ్లు... అమెరికన్ సంస్కృతిలో పిల్లల మీద చదువుల ఒత్తిడి ఉండదు. పిల్లలకు ఏది ఇష్టమో, ఏ కళలో నైపుణ్యం సాధించాలనుకుంటారో దానిని వారే కనిపెట్టేలా, నైపుణ్యాలు సాధించేలా చూస్తారు. మేం కూడా పిల్లలను స్కూళ్లను, కాలేజీకి పంపించలేదు. హోమ్ స్కూలింగ్ అని మాకు గ్రూప్ ఉంటుంది. ఆ కమ్యూనిటీలో పిల్లలకు నచ్చినవి చదువుకుంటారు. తప్పనిసరిగా చదవాలనే నిబంధన పెడితే, మనసుకు ఇష్టంలేని దానిమీద వారెప్పటికీ ప్రావీణ్యులు కాలేరు. ఇవన్నీ ఆలోచించాం. పిల్లలకు ఏది ఇష్టమో అదే చేయమన్నాం. ఇద్దరూ సంగీతం నేర్చుకున్నారు. ఇరవై ఏళ్ల మా అబ్బాయికి శాస్త్రీయ సంగీతం అంటే ఎక్కువ ఇష్టం. పద్దె నిమిదేళ్ల మా అమ్మాయి ఉడెన్ ఫర్నీచర్‌లో తన నైపుణ్యాలను చూపుతుంటుంది. నేను పర్యావరణ హితంగా ఉండే పనులు చేయాలనే ఆలోచనతో రీ యూజబుల్ న్యాపికిన్స్ పై దృష్టి పెట్టాను. మా విధానాలు మా ఇతర కుటుంబాల వారికి నచ్చుతుందని నేను అనుకోను. ఎందుకంటే, ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరుగులు పెట్టేవారే. తమకేది నచ్చుతుందో, ఏం చేయగలమో, ఎందులో సంతృప్తి లభిస్తుందో దానిని కనుక్కోలేరు. ప్రకృతి నీడన, నచ్చిన పనుల్లో భాగస్వాములం అవుతూ పర్యావరణహితగా జీవిస్తున్నాం. నా ఈ ఆలోచనను విరివిగా మార్కెట్లోకి తీసుకెళ్లడానికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్ ద్వారా రకరకాల క్రాఫ్ట్స్ మేళాలో పెడుతూ సాధ్యమైనంత వరకు ప్రజల్లోకి తీసుకెళుతున్నాను' అని వివరించారు హేమ.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.



## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్ట్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.




## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమత్యుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.




# బాలీవుడ్‌లో సోలో హీరోగా..

ఎన్టీఆర్ కెరీర్ క్షిపణిలా దూసుకుపోతున్నది. ఆయన లైనప్ మామూలుగా లేదు. ప్రస్తుతం ఆయన 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ఆయన గ్రేషేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకుడు. యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఈ సినిమా తర్వాత ఆయన ప్రశాంత్‌నీల్ సినిమా చేస్తారు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మించే ఈ సినిమా.. వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలై, 2026 సంక్రాంతికి విడుదల కానుంది. మరోవైపు నెల్సన్ దర్శకత్వంలో సితార ఎంటైర్టెన్మెంట్స్ నిర్మించనున్న సినిమాకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. మొత్తంగా 2028 వరకూ తారక్ డైరీ ఖాళీ లేదు. ఇదిలావుంటే.. తారక్‌తో యష్‌రాజ్ ఫిల్మ్స్ వారు చర్చలు జరుపుతున్నారనేది బాలీవుడ్ మీడియాలో వినిపిస్తున్న లేటెస్ట్ న్యూస్. వారి సంస్థ నుంచి తారక్ కథానాయకుడిగా ఓ భారీ చిత్రం రూపొందనున్నదట. దీనికి కూడా 'వార్ 2' దర్శకుడు అయాన్ ముఖర్జీనే దర్శకుడిగా ఉంటారని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన కథను కూడా అయాన్ సిద్ధం చేశారట. పూర్తిస్థాయి బాలీవుడ్ చిత్రంగా రూపొందించి, పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలనే సంకల్పంతో యష్‌రాజ్ ఫిల్మ్స్ ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలో బహిర్గతం కానున్నాయి.

# విజయ్ చేజార్చుకున్న బిగ్ హిట్స్


చిత్ర పరిశ్రమతో పాటు, యువతలోనూ క్రేజ్ సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల ఆయన నటించిన 'ఫ్యామిలీస్టార్' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ప్రతీ నటుడి దగ్గరకు కొన్ని కథలు వస్తుంటాయి. అన్నింటినీ అందరూ చేయలేరు కదా! అలాగే విజయ్ దగ్గరకు వచ్చిన ఓ నాలుగు కథలు వివిధ కారణాల వల్ల ఆయన చేయలేకపోయారు. వేరే హీరోలతో చేసిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. విజయ్ దగ్గరకు వచ్చిన కథల్లో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా అలరించింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే కథను వెంకీ తొలుత విజయ్‌కు చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేయాల్సివచ్చింది. ఈ మూవీ నితిన్ కెరీర్‌కు మంచి హెల్ప్ అయింది. అటు పూరి జగన్నాథ్, ఇటు రామ్ కెరీర్‌లో మైలురాయిలా నిలిచిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. తొలుత పూరి ఈ కథను విజయ్‌కు వినిపించారు. అయితే, డ్యూయల్ రోల్ కాన్సెప్ట్ విషయంలో విజయ్‌కు కొన్ని అనుమానాలు ఉండటంతో మూవీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో కథ రామ్ దగ్గరకు వెళ్లడం, తన ఎనర్జీని వందరెట్లు పెంచి 'ఇస్మార్ట్ శంకర్'గా రామ్ అలరించడం జరిగిపోయాయి. ఇప్పుడు ఆ మూవీకి కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రాబోతోంది. ఆ తర్వాత పూరి-విజయ్ కాంబోలో వచ్చిన 'లైగర్' ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. యువతను విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'ఆర్‌సి 100' ఒకటి. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ యూత్ రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, కార్తికేయకు మంచి కెరీర్‌ను అందించింది. తొలుత ఈ మూవీ దర్శకుడు అజయ్ పలువురు నటులను అనుకున్నారు. శర్వానంద్‌కు కథ వినిపించినా, రొమాంటిక్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ఆయన వద్దనుకున్నారు. దీంతో విజయ్ దేవరకొండను సంప్రదిస్తే, అప్పటికే తాను చేసిన 'అర్జున్ రెడ్డి' తరహాలోనే ఉంటుందని భావించి నో చెప్పారు. బుచ్చిబాబు దర్శకత్వంలో 2021లో వచ్చిన 'ఉప్పెన' మూవీ యువతను విశేషంగా ఆకట్టుకుంది. వైష్ణవ్‌తేజ్, కృతిశెట్టి జోడీ నటనకు ఫిదా అయిపోయారు. ఇక దేవిశ్రీ మ్యూజిక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే, అర్జున్‌రెడ్డి విడుదలైన తర్వాత విజయ్ రేంజ్ మారిపోవడంతో కథ ఆయనకు నప్పదని భావించారు. ఈ క్రమంలోనే ఇన్‌స్టాలో వైష్ణవ్‌ను చూసిన బుచ్చిబాబు.. సుకుమార్ ద్వారా మెగా కుటుంబాన్ని కలిసి కథ ఓకే చేయించుకున్నారు. అలా విజయ్ చేయాల్సిన కథలు వేరే వాళ్లు చేసి, ఘన విజయాలు అందుకున్నారు.





# నిందతో వస్తున్న వరుణ్ సందేశ్

కాంద్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం 'నింద'లో వరుణ్ సందేశ్ హీరోగా నటించారు. ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విలక్షణ నటుడు నవీన్ చంద్ర చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇటీవల జరిగిన దాదా సాహెబ్ ఫాల్కే ఫెస్టివల్ అవార్డ్సులో అవార్డును అందుకున్న నవీన్ చంద్ర టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ బాగుందని టీంను మెచ్చుకున్నారు. సినిమా మంచి విజయం సాధించి టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. టీజర్ విషయానికి వస్తే.. 'జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు'.. అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాగే టీజర్‌లోని విజువల్స్ కూడా ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్ అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని.. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని దర్శకనిర్మాత తెలిపారు.



# నా బ్యాంక్ ఖాతా హ్యాక్ కాలేదన్న రేణూ

తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుదల చేశారు. తాను ఆ పోస్ట్ పెట్టడం వెనుక కారణాన్ని వివరించారు. అందరికీ నమస్కారం. కొన్ని రోజుల కిందట నాకు ఫుడ్ పాయిజన్ అయింది. హెల్త్ బాగోలేక వీడియోలు చేయడం లేదు. రూ.3500 కోసం రిక్వెస్ట్ నేనే పెట్టాను.. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అవలేదు. విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జంతు సంరక్షణ కోసం నేను రెగ్యులర్‌గా విరాళాలు ఇస్తూ ఉంటాను. దేనికి ఎంత విరాళం ఇవ్వాలనే దానిపై నెలవారీ నాకొక బడ్జెట్ ఉంటుంది. దాని ప్రకారం ఇస్తాను. నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇచ్చేస్తే, నా కోసం, నా పిల్లలకు ఏమీ మిగలదు. ఇంటి అవసరాలు చూసిన తర్వాత మిగిలితే, అప్పుడే విరాళాలు అందిస్తాను. మీరు నా సామాజిక మాధ్యమాలను ఫాలో అవుతుంటే మీకు ఆ విషయం తెలుస్తుంది. గత రెండు, మూడు నెలలుగా మాత్రమే విరాళాలు ఇవ్వడం మొదలు పెట్టాను. ఆకలితో బాధపడే చిన్నారుల కోసం, సంరక్షణ అవసరమైన కుక్కలు, పిల్లులు, ఆవులకు సాయం చేస్తా. రాబోయే ఏడాదిన్నరలో షెల్టర్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పుడు అధికారికంగా మీ నుంచి విరాళాలు అడుగుతాను. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అయిందని మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. మీరు పంపిన డబ్బులు వచ్చాయి.





# రామ్ చరణ్ బాటలో బాలకృష్ణ.. అమెరికాలో 'డాకు మహారాజ్' ఈవెంట్

బాహుబలి, ఆర్ఆర్ఆర్, సలార్, పుష్ప సినిమాలతో తెలుగు సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిన విషయం తెలిసిందే. ఇండియాలోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమాలు మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ రాబడుతున్నాయి. అయితే ఓవర్సీస్‌లో వస్తున్న క్రేజ్ దృష్ట్యా ప్రస్తుతం టాలీవుడ్ సినిమాల ఈవెంట్‌లను ఇక్కడ కాకుండా అమెరికాలో ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పటికే రామ్ చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను యూఎస్ఏలోని టెక్సస్ రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 21న ఈ వేడుకను నిర్వహించబోతున్నారు. ఈ వేడుకతో రామ్ చరణ్ అరుదైన రికార్డు కూడా సాధించబోతున్నాడు. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఇండియాలో కాకుండా అమెరికాలో జరుగబోతుండగా.. ఈ అరుదైన రికార్డును గేమ్ ఛేంజర్‌తో రామ్ చరణ్ తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఇదిలావుంటే తాజాగా రామ్ చరణ్ బాటలో బాలకృష్ణ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను కూడా అమెరికాలో నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. అమెరికా టెక్సస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండేది టెక్సాస్ రాష్ట్రంలోనే అందుకే ఇక్కడ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

# జీవితంలో కొన్ని త్యాగాలు తప్పవు: జాన్వీ

'జీవితంతో కొన్ని సాధించాలంటే కొన్ని త్యాగాలు చేయాలి, సవాళ్లను ఎదుర్కొవాలి, అలాగే అభిమానులు, ప్రేక్షకులను మెప్పించాలంటే కథానాయికగా బలమైన కథలు ఎంచుకోవాలి. వాటితో ప్రేక్షకులను మెప్పించాలి. అందుకోసం చాలా కష్టపడాలి' అంటున్నారు బాలీవుడ్ యువకథానాయిక జాన్వీకపూర్. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని ఆమె చెప్పారు. రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి ఆమె నటించిన చిత్రమిది. క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కింది. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో షూటింగ్ టైమ్‌లో ఎదుర్కొన్న సవాళ్లను గురించి చెప్పుకొచ్చింది. ఈ సినిమా కోసం రేయింబవళ్లు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాను. దర్శకుడు శరణ్ శర్మ ఏ పనిలోనైనా నాణ్యతని కోరుకుంటారు. శిక్షణ సమయంలో ఎన్నో దెబ్బలు తగిలాయి. భుజాలు డిస్‌లొకేట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని వదిలేద్దామని అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ నేను క్రికెట్ ఆడగలనని నాలో ధైర్యం నింపింది శిక్షకులు అభిషేక్ నాయర్, నాయర్, విక్రాంత్ సర్ మాత్రమే' అని అంది. మేము కూడా షూటింగ్ సమయంలో ధోని ధరించే ఏడు నంబరు జెర్సీనే ఉపయోగించాలనుకున్నాం. కానీ ఆ నంబరు ఆయనకు మాత్రమే సొంతం అనుకొని ఆరుని నిర్ణయించాం. అంతేకాదు ఆరు నా లక్కీ నంబరు కూడా. ఈ సినిమాకు కూడా ఆ అదృష్టం కలిసిరావాలని ఆశిస్తున్నా' అని చెప్పారు. జాన్వీ. ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ప్రస్తుతం జాన్వీ రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది. ఎన్టీఆర్ సరసన 'దేవర', రామ్‌చరణ్, బుచ్చిబాబు సాన కాంబోలో వస్తున్న చిత్రంలోనూ నటిస్తోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com